

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

# మేరా భారత్ మహాన్



- తిరంగా ర్యాలీలో వెల్లివిరిసిన విజయానందం
- ర్యాలీకి పోటెత్తిన విజయవాడ ప్రజలు
- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన యాత్ర 5
- బెంజ్ సర్కిల్ వరకు సాగిన వైనం..
- తిరంగా యాత్రలో వెల్లివిరిసిన దేశభక్తి

## ఆపరేషన్ సిందూర్‌కు శాల్యూట్

- సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు సరైన సమాధానం
- ప్రాణాలకు తెగించి పోరాడుతున్న సైనికులకు వందనం
- భారత ప్రతిష్టను చూడలేక అసూయతో పాక్ కుట్రలు
- భారత్‌వైపు ముష్కరులు కన్నెత్తి చూడకుండా సైన్యం జవాబిచ్చింది
- మనదేశ బలం, బలగం సాయుధ దళాలే
- ఉగ్రవాదంపై ప్రధాని మోదీది రాజీలేని పోరాటం
- తిరంగా యాత్రలో సీఎం చంద్రబాబు స్పష్టం
- వందేమాతరం నినాదాలతో మార్మోగిన బెజవాడ

4లో...



# రికార్డు బద్దలుకొడదాం!

- అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు విశాఖ వేదిక
- మే 21నుంచి జూన్ 21వరకు యోగా మంత్
- రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాల నిర్వహణ
- నెలరోజుల పాటు యోగా సాధన చేసిన వారికి సర్టిఫికెట్
- లక్షల మందితో ప్రధాని యోగాసనాలకు విస్తృత ఏర్పాట్లు
- ఆర్‌కె బీచ్‌నుంచి తీరం పొడవునా యోగాసనాలకు అవకాశం
- రాష్ట్రంలో యోగా సాధన ఆరోగ్య వ్యాపకం కావాలి
- యోగాలో కొత్త రికార్డ్ సృష్టిద్దామన్న చంద్రబాబు
- అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ముఖ్యమంత్రి సమీక్ష

- వివరాలు 3లో...

## మద్యం కుంభకోణం..

## ఈ ప్రశ్నలకు జగన్ ముఠా సూటిగా సమాధానం చెప్పగలదా?

1. జగన్ పాలనలో మద్యం రోగుల సంఖ్య, మద్యం మరణాలు గతం కన్నా రెట్టింపు ఎందుకు పెరిగాయి?నాసిరకం మద్యం వల్ల కాదా?
2. మద్యం పాలసీ నిర్ణయించడానికి ప్రైవేటు భవనాల్లో జగన్ ముఠా ఎందుకు దొంగ చాటు సమావేశాలు జరిపారు? దొంగచాటు సమావేశాలు జరిపింది కమీషన్ల కోసం కాదా?
3. కమీషన్లు ఇవ్వలేదనే కదా ఇంటర్నేషనల్ బ్రాండ్లకు సరఫరా ఆర్డర్లు నిరాకరించింది?

- పూర్తి వివరాలు 3లో..

## ధర తగ్గకూడదు.. కొనుగోళ్లు ఆగకూడదు..



- రైతులవద్ద మిగిలిన పొగాకును కంపెనీలు కొనాల్సిందే
- క్వింటాల్‌కు రూ.12,500 ధర చెల్లించాలి
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఉపేక్షించం, చర్యలకు వెనకాడం
- ఇకపై రైతులతో బైబ్యాక్ పాలసీ ఒప్పందం చేసుకోవాలి
- అధికారులు, ట్రేడర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- కిలోకు రూ.500 ధర తగ్గకుండా కోకో గింజల కొనుగోలు
- కోకో కొనుగోళ్లకు త్వరలో ఆయిల్‌పామ్ తరహా విధానం
- నష్టపోయిన మిర్చి రైతుల జాబితా రూపొందించండి
- సన్నరకాలు పండించేలా వరి రైతుల్ని ప్రోత్సహించండి
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టం

2

## దేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి

# పునాదిరాయి రెన్యూ!




- చంద్రబాబు నేతృత్వంలో ట్రెండ్ సెట్ చేస్తోన్న ఏపీ
- కలలు కనడమేకాదు... భారీ పెట్టుబడులతో వాటిని సాకారం చేస్తున్నాం
- 8నెలల వ్యవధిలోనే క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించాం
- క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనే మా విజన్
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- రూ.22వేల కోట్ల రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌కు లోకేష్ శంకుస్థాపన
- త్వరలోనే రాయలసీమకు హైకోర్టు బెంచి వస్తుందని హామీ

6




## ఇబ్బందులు తీర్చి

# అండగా ఉంటా

- వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా
- అనంతపురం జిల్లా గుత్తిలో మంత్రి లోకేష్ 64వ ప్రజాదర్బార్
- అందరినీ ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి
- ప్రతి ఒక్కరినీ ఆదుకుంటానని మంత్రి భరోసా

8

నేడు 'అనంత' తిరంగా యాత్రలో మంత్రి లోకేష్ 10

# ధర తగ్గకూడదు...
# కొనుగోళ్లు ఆగకూడదు...

- రైతులవద్ద మిగిలిన పొగాకును కంపెనీలు కొనాల్సిందే
- క్వింటాల్‌కు రూ.12,500 ధర చెల్లించాలి
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఉపేక్షించం, చర్యలకు వెనకాడం
- ఇకపై రైతులతో బైబ్యాక్ పాలసీ ఒప్పందం చేసుకోవాలి
- అధికారులు, ట్రేడర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- కిలోకు రూ.500 ధర తగ్గకుండా కోకో గింజల కొనుగోలు
- కోకో కొనుగోళ్లకు త్వరలో ఆయిల్‌పామ్ తరహా విధానం
- నష్టపోయిన మిర్చి రైతుల జాబితా రూపొందించండి
- సన్నరకాలు పండించేలా వరి రైతుల్ని ప్రోత్సహించండి
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పొగాకు పండించిన రైతులు ఎట్టిపరిస్థితుల్లో నష్టపోకూడదని... పొగాకు రేటు తగ్గకుండా గిట్టుబాటు ధరకు ట్రేడర్లు కొనుగోలు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోళ్లను ఆపకూడదని, రైతుల దగ్గర ప్రస్తుతం ఉన్న పంట కొనుగోళ్లను వెంటనే జరపాలని స్పష్టం చేశారు. తాను రైతులు, పరిశ్రమలు – సంస్థల యజమానులు ఇద్దరితోనూ స్నేహపూర్వకంగా ఉంటానని, అలాగని రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు. ఈ విషయాన్ని ట్రేడర్లు దృష్టిలో పెట్టుకోవాలని, ప్రస్తుతం తలెత్తిన సంక్షోభాన్ని నివారించకుంటే ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని ముఖ్యమంత్రి కొనుగోలుదారులను హెచ్చరించారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం పొగాకు, కోకో, మిర్చి, ధాన్యం కొనుగోలు – గిట్టుబాటు ధరలపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రధానంగా పొగాకు ధర పతనం కావడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూసి... రైతుల్లో అధికారులు నమ్మకం నింపాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకుండా చూడాలని స్పష్టం చేశారు.

## 20 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు లక్ష్యం

హెచ్‌డి బర్లే పొగాకును నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ.12,500కు కంపెనీలు కొనుగోలు చేయాలి. జీపీఐ, ఐటీసీ కంపెనీలు తక్షణమే 20 మిలియన్ కిలోల కొనుగోళ్లను ప్రారంభించాలి. కంట్రోల్ రూమ్, వాట్సాప్ గ్రూప్ ద్వారా రోజువారీగా కొనుగోళ్లను పర్యవేక్షించాలి. వ్యవసాయ శాఖ ప్రతి రెండు రోజులకు ఒకసారి కొనుగోలు వివరాలను నివేదించాలి. వచ్చే సాగు సీజన్‌లో అంతర్జాతీయ డిమాండ్, ధరల ఆధారంగా హెచ్‌డి బర్లే సాగు విస్తీర్ణాన్ని నియంత్రించేలా, ఈరకం సాగువైపు మళ్లకుండా రైతుల్లో అవగాహన పెంచేందుకు 2025 జూన్‌నుంచి సమావేశాలు నిర్వహించాలి' అని ముఖ్యమంత్రి స్పష్టంగా పేర్కొన్నారు.

## పొగాకు నిల్వలు ఎక్కడా మిగలకూడదు

రైతుల ఇళ్లల్లోనూ, పొలాల్లోనూ ఎక్కడా పొగాకు నిల్వలు మిగిలిపోకూడదని.... తక్షణం కంపెనీలు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి అవసరమైతే గోదాముల్లో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు ఏస్థాయిలో జరుపుతున్నారు, ఎంతమేర ధర చెల్లిస్తున్నారు... అనే నివేదిక సోమవారంనాటికి ఇవ్వాలని ఆదేశించారు. రైతుల్లో అసంతృప్తి రావడానికి వీల్లేదని, వారు నష్టపోకూడదని స్పష్టం చేశారు.

## అనూహ్యంగా పెరిగిన పొగాకు దిగుబడి

ఎఫ్‌సీవీ, వైట్ బర్లీ, హెచ్డీ బర్లీ.. ఈ 3 రకాల పొగాకు కలిపి 2024–25 కాలంలో రాష్ట్రంలో 1,90,456 హెక్టార్లలో సాగు చేశారని... 450 మిలియన్ కేజీల దిగుబడి వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది అత్యధిక పంట దిగుబడి అని, మిగిలిన పంటల నుంచి పొగాకు సాగువైపు రైతులు మొగ్గు చూపించడంతో... అనూహ్యంగా ఉత్పత్తి రెట్టింపై సమస్య ఉత్పన్నమైందన్నారు.

## అధిక ధరలు చూపి మాయాజాలం

పొగాకు ధర పతనం కాకుండా చర్యలు తీసుకోవడంలో పొగాకు బోర్డు విఫలమైందని... జీపీఐ, ఐటీసీవంటి ట్రేడర్లతో సరైన సమన్వయం లేదని ముఖ్యమంత్రి అన్నారు. అత్యధిక ధరలు ఆశ చూపించి రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, తీరా పంట చేతికి వచ్చేసరికి అమాంతం ధరలు తగ్గించడం సరికాదన్నారు. కనీస మద్దతు ధర కల్పించకుండా సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని కంపెనీల తీరును ముఖ్యమంత్రి తప్పుబట్టారు.

## బై బ్యాక్ పాలసీ ఉంటేనే పొగాకు సాగు

ప్రస్తుతం నెలకొన్న సమస్యను అధిగమించాలంటే బైబ్యాక్ పాలసీ ఉత్తమమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇకపై కంపెనీలతో రైతులు బైబ్యాక్ ఒప్పందం చేసుకోవాలని సూచించారు. బైబ్యాక్ విధానం అమలు, కొనుగోళ్లు జరిగేలా పొగాకు బోర్డు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ డిమాండ్, సప్లయ్‌కు అనుగుణంగా ధర నిర్ణయించి రైతులకు లాభాలు వచ్చేలా చేయాలన్నారు. గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఇబ్బంది పెడితే రైతులు పూర్తిగా పొగాకు పండించడం మానేస్తారని, అప్పుడు కంపెనీలన్నీ మూతపడే పరిస్థితి తలెత్తుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అలాగే క్రాప్ రీషెడ్యూల్ చేయాలని, దీనికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. పొగాకు నుంచి ఇతర వాణిజ్య పంటల సాగువైపు రైతులు మళ్లేలా అవగాహన కల్పించాలన్నారు. పంట మార్పిడి ద్వారానే రైతులు నష్టపోకుండా ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు.

## కొనుగోళ్ల ఆలస్యంపై కంపెనీల వివరణ

పొగాకు బోర్డు కేవలం ఎఫ్‌సీవీ పొగాకు ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులను నియంత్రిస్తుంది. వైట్ బర్లే (వినుకొండ బర్లే)ను 90 శాతం కంపెనీలు కొనుగోలు చేశాయి. మిగిలిన హెచ్‌డి బర్లే రకాన్ని రైతులు కంపెనీలతో ఏవిధమైన ఒప్పందం లేకుండా సాగు చేస్తున్నారు. మిర్చి, మొక్కజొన్న, పత్తిలో తెగుళ్లు ఎక్కువ అవ్వడం, హెచ్‌డి బర్లే పొగాకు మొక్కలు స్థానిక నర్సరీల్లో అందుబాటులో ఉండటంతో రైతులు ఈ రకం సాగుకు మొగ్గు చూపిస్తున్నారు. బాపట్ల, ప్రకాశం, నంద్యాల, గుంటూరు జిల్లాల్లో ప్రధానంగా ఈ రకాన్ని ఎక్కువ సాగు చేస్తున్నారు. దిగువ ఆకులు 15 మిలియన్ కిలోలు ఇప్పటికే కంపెనీలు, స్థానిక వ్యాపారులు కొనుగోలు చేశారు. మిగిలిన పంటను కొనేందుకు ఎగుమతి ఆర్డర్ల కోసం ఎదురు చూస్తున్నామని, అలాగే గోదాముల కొరత, నిధుల సమస్య ఉందని, కూలీల సమస్య వల్ల గ్రేడింగ్, ప్రాసెసింగ్ ఆలస్యంగా సాగుతోందని కంపెనీలు చెబుతున్నాయి.

## కోకోకు గిట్టుబాటు ధర కల్పించాలి

కోకో పంట గిట్టుబాటు ధరపైనా సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని మాండలీజ్ సంస్థకు సూచించారు. కోకో గింజల కొనుగోలులో రైతులను ఏ కంపెనీ దోపిడి చేయడాన్ని సహించేది లేదన్నారు. ఇతర కంపెనీలతోనూ సంప్రదింపులు జరిపి కిలో రూ.500 ధరకు కొనుగోలు చేసేలా సమన్వయం చేయాలని సూచించారు. కోకో సాగు నుంచి.... పంట విలువ పెంపు వరకు ప్రణాళికను మాండలీజ్ సంస్థ రూపొందించాలని చెప్పారు. ఆయిల్ పామ్ తరహాలో ఒక ప్రత్యేక విధానం రూపొందించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు.

## కొనుగోలు సంస్థలు సహకరించాలి

రైతులు, పరిశ్రమలకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని, ఆ విధంగానే కంపెనీలు ప్రభుత్వానికి సహకరించి రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో కోకో రైతుల దగ్గర చివరి గింజ వరకు కొనుగోలు జరపాలన్నారు. ఫార్వర్డ్– బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కోకో గింజల నాణ్యతను మెరుగుపరచడానికి కొనుగోలు సంస్థలు రైతులకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు.

## నాణ్యత సాకుతో ధర తగ్గిస్తున్న సంస్థలు

రాష్ట్రంలో ఈ ఏడాది 12,000 మెట్రిక్ టన్నుల కోకో దిగుబడులు రాగా, ఇప్పటికే అధిక మొత్తంలో కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతేడాది అత్యధిక ధర చెల్లించి.. ఈ ఏడాది ఒక్కసారిగా ధర తగ్గించడంతో రైతుల్లో ఆందోళన మొదలైందని తెలిపారు. ఏపీలో కోకో పంట నాణ్యత తక్కువ ఉందని, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టు లేదని చెప్పి కొనుగోలు సంస్థలు ధరలు తగ్గించాయని అన్నారు. అయితే ప్రస్తుతం కోకో రైతుల దగ్గర మిగిలిపోయిన 2,000 మెట్రిక్ టన్నుల దిగుబడిని పూర్తిగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

## నష్టపోయిన మిర్చి రైతులతో జాబితా

వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా మిరప పంటను విక్రయించిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తక్కువ ధరకు అమ్మడం ద్వారా రైతులు ఎంతమేర నష్టపోయారనే దానిపై అధ్యయనం చేయాలని చెప్పారు. ఈ జాబితాలో దళారులను పూర్తిగా తొలగించి, నిజమైన రైతులను మాత్రమే చేర్చాలని స్పష్టం చేశారు. మిర్చి రైతుల్లో పురుగుమందుల వినియోగం తగ్గించేలా, ఎగుమతులు తగ్గట్టు నాణ్యతాప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.

## పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ

రాష్ట్రంలో ఇంకా రైతుల దగ్గర మిగిలివున్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అలాగే సన్న రకాలు పండించేలా రైతుల్ని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు ఇప్పటివరకు ఈ రబీలో 1,41,144 మంది రైతుల నుంచి 17.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, వీరికి రూ.3,258 కోట్లు జమ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2023–24 రబీ కాలానికి కేవలం 10.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 49,866 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.1,103 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. అలాగే, ఈ ఖరీఫ్‌లో 5,65,369 మంది రైతుల నుంచి 35.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, వీరికి రూ. 8,278 కోట్లు జమ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2023–24 ఖరీఫ్ కాలానికి కేవలం 29.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4,97,907 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.6,549 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.

# రికార్డు బద్దలుకొడదాం!

- అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు విశాఖ వేదిక
- మే 21నుంచి జూన్ 21వరకు యోగా మంత్
- రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాల నిర్వహణ
- నెలరోజుల పాటు యోగా సాధన చేసిన వారికి సర్టిఫికెట్
- లక్షల మందితో ప్రధాని యోగాసనాలకు విస్తృత ఏర్పాట్లు
- ఆర్‌కె బీచ్‌నుంచి తీరం పొడవునా యోగాసనాలకు అవకాశం
- రాష్ట్రంలో యోగా సాధన ఆరోగ్య వ్యాపకం కావాలి
- యోగాలో కొత్త రికార్డ్ సృష్టిద్దామన్న చంద్రబాబు
- అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ముఖ్యమంత్రి సమీక్ష




అమరావతి (చైతన్య రథం): విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా డేను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జూన్ 21న జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈసారి విశాఖలో పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. దీంతో ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గ్రాండ్ సక్సెస్ చేసే అంశంపై ఫోకస్ పెట్టిన సీఎం... కార్యచరణపై క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం అధికారులతో సమీక్ష చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ "'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్'ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు.. రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర-2025' థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీనికోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21నుంచి జూన్ 21వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీనికోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజులపాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగాపై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి. అదేవిధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతిచోటా యోగాపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలి. మనం నిర్వహించే యోగా డే విస్తృత ప్రాచుర్యం కల్పించడానికి ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలి. ఏపీలో జరిగే యోగా డే గత 10 ఏళ్ల కార్యక్రమాలను తిరగరాసేలా ఉండాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

## లక్షల మందితో కార్యక్రమం

ఆర్‌కె బీచ్‌లో ప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాలు, నిర్వహణపై అధికారులు ప్రజెటేషన్ ఇచ్చారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్నిచోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. యోగా నిర్వహించేందుకు 68 ప్రాంతాలు గుర్తించారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్, క్రికెట్, పోలీస్, స్పోర్ట్స్, నావీ ప్రాంగణాలతోపాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించారు. ఈ 68 లోకేషన్ల ద్వారా 2,58,948 మంది యోగా సాధనకు అవకాశం కల్పిస్తున్నట్టు అధికారులు తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే విశాఖ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా 5 లక్షల మంది భాగస్వాములయ్యేలా ఆర్కె బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతాల్లో ప్రజలను ఆహ్వానించి యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## యోగాలో కొత్త రికార్డ్ సృష్టిద్దాం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో జూన్ 21ని అంతర్జాతీయ యోగా డేగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. యోగా డే రోజులో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా సాధన ఉంటుంది. 2015లో తొలిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు 36 వేలమందితో ఒకే వేదికపై నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డుకు ఎక్కింది. తొలి ఏడాది 84 దేశాల్లో యోగాను నిర్వహించారు. ప్రపంచంలోని 170కి పైగా దేశాలు యోగా డేను ప్రస్తుతం నిర్వహిస్తున్నాయి. 2023లో సూరత్‌లో 1,53,000మందితో ఒకేచోటఅంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి మరోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లకు ఎక్కింది. సూరత్ తరహా మోడల్‌లో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి... ఈసారి ఆ రికార్డును తిరగరాయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్, కేంద్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

---

# నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయి మహానాడులను ఘనంగా నిర్వహించాలి

### - టీడీపీ నేతలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశం



అమరావతి(చైతన్యరథం): దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు, పద్మశ్రీ, నటరత్న, డాక్టర్ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా నిర్వహించే మహానాడుకు ముందు నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలో మహానాడులు నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు,సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు 18, 19, 20తేదీల్లో నియోజకవర్గ మహానాడులు, 22, 23 తేదీలలో పార్లమెంట్ మహానాడులు నిర్వహించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శుక్రవారం పార్టీ నేతలకు తెలియజేశారు. అసెంబ్లీ నియోజకవర్గ మహానాడు తీర్మానాలను ఈ నెల 21వ తేదీలోపు, పార్లమెంట్ నియోజకవర్గ తీర్మానాలను ఈ నెల 24వ తేదీలోపు పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపాలన్నారు. కార్యకర్తలు, అభిమానులు,సానుభూతిపరులు, నాయకులు, మహిళలను మహానాడు కార్యక్రమానికి ఆహ్వానించి జయప్రదం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో పల్లా శ్రీనివాసరావు కోరారు. టీడీపీ మహానాడు ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరగనున్న విషయం తెలిసిందే.

---

# మద్యం కుంభకోణం..

### ఈ ప్రశ్నలకు జగన్ ముఠా సూటిగా సమాధానం చెప్పగలదా?

1. జగన్ పాలనలో మద్యం రోగుల సంఖ్య, మద్యం మరణాలు గతం కన్నా రెట్టింపు ఎందుకు పెరిగాయి?నాసిరకం మద్యం వల్ల కాదా?
2. మద్యం పాలసీ నిర్ణయించడానికి ప్రైవేటు భవనాల్లో జగన్ ముఠా ఎందుకు దొంగ చాటు సమావేశాలు జరిపారు? దొంగచాటు సమావేశాలు జరిపింది కమీషన్ల కోసం కాదా?
3. కమీషన్లు ఇవ్వలేదనే కదా ఇంటర్నేషనల్ బ్రాండ్లకు సరఫరా ఆర్డర్లు నిరాకరించింది?
4. కమీషన్లు ఇచ్చినందుకే కదా నాసిరకం బ్రాండ్లు అనుమతించింది?
5. కమీషన్ల కోసం కాదా నాసిరకం మద్యం ధరలు రెట్టింపు చేసి పెంచింది?
6. కమీషన్ల కోసమే కదా డిజిటల్ పేమెంట్స్ కాకుండా నగదు చెల్లింపుల ద్వారా అమ్మకాలు చేసింది?
7. కమీషన్లు రూ.3,200 కోట్లకు సిట్ ఆధారాలు సేకరించినందుకే కదా ఈడీ కేసు నమోదు చేసింది?
8. కమీషన్లకు ప్రాథమిక ఆధారాలు ఉన్నందునే కదా సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించింది.
9. జగన్ కోటరీలో ఉన్న ధనుంజయరెడ్డి, కె.నాగేశ్వరరెడ్డి, బాలాజీ గోవిందప్ప, మిథున్‌రెడ్డి మద్యం కుంభకోణంలో ఉన్నారంటే దానికి బాధ్యత జగన్‌ది కాదా?
10. వేల కోట్ల మద్యం కుంభకోణం మాజీ సీఎం జగన్ ప్రమేయం లేకుండా ఎలా జరుగుతుంది?
11. మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్ధిదారు జగన్ కాబట్టే కదా నిందితులను సాక్షి మీడియా నిస్సిగ్గుగా వెనకేసుకొస్తున్నది?
12. సాధారణ ఉద్యోగి కె.నాగేశ్వరరెడ్డి కుమారుడికి అన్ని కంపెనీలు అంత వేగంగా ఎలా పెట్టగలరు?
13. ఆనాడు గాలి జనార్దనరెడ్డిని సమర్థించిన సాక్షి మీడియా నేడు కోర్టు తీర్పును తప్పు పట్టగలదా?
14. జగన్ దోపిడీని చంద్రబాబుకు అంటగట్టి రాసిన అబద్ధమే వందసార్లు సాక్షిలో రాస్తే దాన్ని నమ్మడానికి రాష్ట్ర ప్రజలకు తెలివిలేదని భావిస్తున్నారా?
15. చంద్రబాబుపై జగన్, ఆయన తండ్రి పెట్టిన కేసులకు ఒక్క దానికి కూడా ఎందుకు ఆధారాలు చూపలేకపోయారు?
16. జగన్‌తోపాటు ఐఏఎస్‌లు,ఐపీఎస్‌లు, పారిశ్రామిక వేత్తలు పెద్దసంఖ్యలో ఎందుకు జైళ్ల పాలయ్యారు?

**- గురజాల మాల్యాద్రి,**
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# ఆపరేషన్ సిందూర్‌కు శాల్యూట్



- సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు సరైన సమాధానం
- ప్రాణాలకు తెగించి పోరాడుతున్న సైనికులకు వందనం
- భారత ప్రతిష్టను చూడలేక అసూయతో పాక్ కుట్రలు
- భారత్‌వైపు ముష్కరులు కన్నెత్తి చూడకుండా సైన్యం జవాబిచ్చింది
- మనదేశ బలం, బలగం సాయుధ దళాలే
- ఉగ్రవాదంపై ప్రధాని మోదీది రాజీలేని పోరాటం
- తిరంగా యాత్రలో సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం
- వందేమాతరం నినాదాలతో మార్మోగిన బెజవాడ

విజయవాడ (చైతన్య రథం): మహిళల నుదుటి సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్‌తో బలమైన బదులిచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌పై తమ ఆటలు సాగవని పాకిస్థాన్ గ్రహించాలని, మన దేశంపై దాడి చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుందన్నారు. ఉగ్రవాదంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సైనికులకు శాల్యూట్ చేస్తున్నానన్నారు. మోదీ రూపంలో దేశానికి సమర్థవంతమైన నాయకుడు లభించాడని, ఉగ్రవాదం అంతుచూడాలని ప్రధాని సంకల్పించారన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా విజయవాడలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో సీఎం చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... పహల్గాం ఘటన గుర్తుకురాగానే మనలో పౌరుషం, ఉద్వేగం వస్తుంది. భార్య ముందే భర్తను, కొడుకు ముందే తండ్రిని మతం పేరు అడిగి మరీ చంపేశారు. ఆడబిడ్డల నుదుట తిలకం తుడిచిన ఉగ్రవాదులు ఈ భూమిమీద ఉండకూడదని ఆపరేషన్ సిందూర్‌కు శ్రీకారం చుట్టాం. ఉగ్రవాదంపై పోరాడుతున్న మన సైనిక దళాలకు శాల్యూట్ చేస్తున్నాను. అత్యంత కఠినమైన పరిస్థితుల్లో దేశాన్ని కాపాడుతున్న జవాన్లకు నమస్కరిస్తున్నా. వారి పోరాటంవల్లే మనం క్షేమంగా ఉన్నాం. మన దేశ గౌరవం, బలం, బలగం సాయుధ బలగాలే. ఉగ్రవాదులు భారత్‌వైపు కన్నెత్తి చూడకుండా రక్షణ దళాలు ఉగ్రవాద శిబిరాలను కుప్పకూల్చాయి.

మన సైనికులను చూసి ఏపీనే కాదు... దేశమంతా గర్విస్తోంది. మనం అధైర్యపడాల్సిన అవసరం లేదు. జాతీయ జెండా చూడగానే మనందరిలో ఉత్సాహం, ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఆ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ఈ ప్రాంతం వారే కావడం మనందరికీ గర్వకారణం అన్నారు.

ఉగ్రవాదంపై ప్రధాని మోదీ రాజీలేని పోరాటం మన దేశానికి సరైన సమయంలో దొరికిన సమర్థ నాయకుడు ప్రధాని మోదీ. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య ఉగ్రవాదం. మనం ఎప్పుడూ ఇతర దేశాలపై యుద్ధాలకు వెళ్లం. మన జోలికి వస్తే మాత్రం తగిన బుద్ధి చెప్పితీరుతాం. ప్రధాని మోదీ ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తున్నారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఎక్కడా దాక్కున్నా తుదముట్టించేందుకు ప్రధాని సంకల్పించారు. ఆపరేషన్ సిందూర్‌తో శత్రు దేశాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తీవ్రవాద రూపంలో మనదేశానికి వస్తే అదేవారికి చివరిరోజవుతుంది. మన దేశం రక్షణలోనే కాదు ఆర్థిక శక్తిగానూ ఎదుగుతోంది. కుట్రలు, కుతంత్రాలు, అసూయ పడేవారెవరూ మన దేశాన్ని ఏం చేయలేరు. 2047 నాటికి ప్రపంచంలోనే భారతదేశం మొదటి లేదా రెండో స్థానాల్లో నిలుస్తుంది. దేశ భద్రత, సమగ్రత కోసం మనమంతా ఏకతాటిపై నడవాలి. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ స్ఫూర్తితో ముందుకు వెళదాం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.








చైతన్యరథం





# మేరా భారత్ మహాన్

- తిరంగా ర్యాలీలో వెల్లివిరిసిన విజయానందం
- ర్యాలీకి పోటేత్తిన విజయవాడ ప్రజలు
- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన యాత్ర
- బెంజ్ సర్కిల్ వరకు సాగిన వైనం..
- తిరంగా యాత్రలో వెల్లివిరిసిన దేశభక్తి







విజయవాడ (చైతన్య రథం): పహల్గాంలో ఉగ్రదాడులకు ప్రతిగా దేశ ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో.. దేశవ్యాప్తంగా శుక్రవారం తిరంగా యాత్ర ర్యాలీని భారత్ నిర్వహించింది. అందులో భాగంగా విజయవాడ నడిబొడ్డున బందర్‌రోడ్‌లో పెద్దఎత్తున నిర్వహించిన తిరంగా యాత్రకు ప్రజలు, యువత, మాజీ సైనికులు, విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. దాయాది దేశం పాక్‌పై భారత్ సాధించిన విజయ సంకేతంగా చేతుల్లో జాతీయ జెండాలను చేపట్టి దేశభక్తిని ప్రదర్శించారు. తిరంగా యాత్ర ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ జాతీయ నాయకురాలు పురందేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్దసంఖ్యలో పాల్గొని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు.

నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి తిరంగా యాత్ర ప్రారంభమైంది. బందర్ రోడ్‌లోని పీవీపీ మాల్, వివంతా హెూటల్ మీదుగా బెంజ్ సర్కిల్‌కు చేరుకుంది. తిరంగా యాత్రకు మద్దతుగా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు జాతీయ జండాలు చేతబూని ముందుండి ర్యాలీని నడిపించారు. తిరంగా యాత్ర ర్యాలీకి వేల సంఖ్యలో ప్రజలు హాజరై శత్రుదేశం దుశ్చర్యలపై భారత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని ప్రశంసించారు. మన దేశం ఒకరి జోలికి వెళ్లదు. ఎవరైనా మన దేశం జోలికి వస్తే చావుదెబ్బ తప్పదని ప్రపంచానికి చాటినట్లయిందని యువత తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ర్యాలీలో భారత మాతాకు జై అంటూ పెద్దపెట్టున నినాదాలు మిన్నంటాయి. బెంజ్ సర్కిల్‌లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురందేశ్వరీలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ అనే సైనికుడు దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ముందుగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంవద్ద ఏర్పాటు చేసిన వేదికపై దేశ సౌభ్రాతృత్వాన్ని, సార్వభౌమత్వం చాటిచెప్పే విధంగా దేశభక్తీ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు వీక్షకులను ఉర్రూతలూగించాయి.












# దేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి రెన్యూ!

అనంతపురం (చైతన్యరథం): రెన్యూపవర్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మేం వేస్తున్న పునాదిరాయి... భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికే పునాదిరాయి లాంటిదని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ స్థాపించనున్న రూ.22వేల కోట్ల విలువైన 4.8 గిగావాట్ల హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రెన్యూ పవర్‌కు చెందిన పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నంగా పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా... నిరుద్యోగ యువత ఆశలకు ఊపిరి పోస్తుంది, రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు- ఇది ఒక ఉద్యమం. ఈ సందర్భం.. మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల కాలం నుండి.. భవిష్యత్ తరం ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.



- చంద్రబాబు నేతృత్వంలో ట్రెండ్ సెట్ చేస్తోన్న ఏపీ
- కలలు కనడమేకాదు... భారీ పెట్టుబడులతో వాటిని సాకారం చేస్తున్నాం
- 8నెలల వ్యవధిలోనే క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించాం
- క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనే మా విజన్
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- రూ.22వేల కోట్ల రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌కు లోకేష్ శంకుస్థాపన
- త్వరలోనే రాయలసీమకు హైకోర్టు బెంచి వస్తుందని హామీ

## ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ప్రింట్

ఇక్కడ ఉత్పత్తి అయ్యే ప్రతి మెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారథ్యం వహిస్తుంది. భారతదేశంలో గ్రీన్ పవర్ హౌస్‌గా మారుతున్న ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన రెన్యూ చైర్మన్, సిఇఓ సుమంత్ సిన్హా, సంస్థ బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు. రెన్యూ పవర్ ఇక్కడ ఏర్పాటు చేసే భారీ ప్రాజెక్టు మా పాలనా సామర్థ్యాన్ని ప్రతిబింబించడమేగాక భవిష్యత్‌పై నమ్మకానికి వెలుగురేఖగా నిలుస్తుంది. ఆరేళ్ల తర్వాత రెన్యూ గతంకంటే మెరుగ్గా ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చింది. ఈ విప్లవాత్మక మార్పు వెనుక ఒక దార్శనికుడు ఉన్నాడు. ఆయన రేపటి గురించే కాకుండా రాబోయే దశాబ్దాల గురించి కూడా ముందుగా ఆలోచిస్తాడు. విజనరీ లీడర్ చంద్రబాబు కేవలం రోడ్లు, మౌలిక సదుపాయాలను మాత్రమే నిర్మించడం లేదు, రేపటితరం భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నారు. ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. ఆ దార్శనికుడి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ట్రెండ్‌ను ఫాలో కావడం లేదు, ట్రెండ్ సెట్ చేస్తోంది. సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో 2024, అక్టోబర్‌లో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐసీఈ) పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారిందని మంత్రి లోకేష్ అన్నారు.

## రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో దూసుకు పోతున్నాం

చంద్రబాబునాయుడు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అయిదేళ్ల విరామం తర్వాత సమర్థవంతమైన పనితీరుకు ప్రతీకగా రూపాంతరం చెందుతోంది. భారతదేశ పునరుత్పాదక పటంలో తిరిగి చేరడం కాదు, రెన్యూవబుల్ ఎనర్జీలో సరికొత్త మ్యాప్‌లను రూపొందిస్తున్నాం. పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు సంబంధించి 2024లో మేం ఒక ప్రతిష్టాత్మకమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలన్న మా సాహసోపేతమైన లక్ష్యం అత్యవసరమైంది. మేం కలలు కనడమేగాక వాటిని సాకారం చేస్తున్నాం. కేవలం 8నెలల వ్యవధిలో క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగాం. టాటా పవర్ (7,000 వీఓ) : రూ.49,000 కోట్లు, ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్: రూ.1.86 లక్షల కోట్లు, వేదాంత సెరెంటికా (10,000 వీఓ): రూ.50,000 కోట్లు, ఎస్‌ఏఈఎల్ ఇండస్ట్రీస్ (1,200 వీఓ) : రూ. 6,000 కోట్లు, బ్రూక్‌ఫీల్డ్ (8,000 వీఓ): రూ. 50,000 కోట్లు...ఇవి కేవలం పెట్టుబడులు మాత్రమే కాదు, రాష్ట్రంపై విశ్వాసానికి అవి సంస్థల ఆమోద ముద్రలు. ఆంధ్రప్రదేశ్‌పై ఆయా కంపెనీల నమ్మకంతోపాటు గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఏపీ సిద్ధంగా ఉందనడానికి ఇది నిదర్శనం. అనంతపురం రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ రెండు దశల్లో నిర్మితమవుతుంది. తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సముదాయం పెద్దఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుందని మంత్రి లోకేష్ వివరించారు.

## 5ఏళ్ల తర్వాత ఏపీలో గ్రీన్ ఎనర్జీ పునరుజ్జీవనం

ఐదేళ్ల విరామం తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఎనర్జీ పునరుజ్జీవనానికి రెన్యూ ప్రత్యక్షసాక్షిగా నిలుస్తోంది. రెన్యూ వంటి ప్రధాన పునరుత్పాదక ఇంధన సంస్థల తిరిగి రాక ప్రపంచానికి బలమైన సందేశాన్ని పంపుతోంది. ఇది ఆంధ్రప్రదేశ్ దశాబ్దం, ఇది క్లీన్ ఎనర్జీ అరుణోదయ రాష్ట్రం. 2019కి ముందు రెన్యూ పవర్ ఏపీలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడిదారుల్లో ఒకటి అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ వారు తిరిగి రావడానికి కారణం మనపై నమ్మకం. పాలసీలు బలంగా ఉంటే విశ్వాసం తిరిగి వస్తుంది. దార్శనిక నాయకత్వం ఉంటే అనివార్య వృద్ధి సాధ్యమవుతుంది. రెన్యూ పవర్ చైర్మన్ సుమంత్ సిన్హా మన రాష్ట్రంపైన, భవిష్యత్తుపైన ఉంచిన నమ్మకం స్ఫూర్తిదాయకం. మీ రాక కేవలం భాగస్వామ్యం మాత్రమే కాదు, ఇది దార్శనికత, విలువల కలయిక. ఈ కార్యక్రమానికి కార్యరూపమిచ్చిన ప్రభుత్వ అధికారులు, భాగస్వాములందరికీ ధన్యవాదాలు. మేము కాంక్రీటు వేయడం మాత్రమే కాదు, ఒక విజన్‌ను రూపొందిస్తున్నాం. క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ మా విజన్. నా క్యాబినెట్ సహచరులు, సంబంధిత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ, సంబంధిత జిల్లా అధికారులందరూ ఈ ప్రాజెక్టులు సకాలంలో ప్రారంభించేలా అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందించాలని నేను అభ్యర్థిస్తున్నాను. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ సమయంలో పెట్టుబడిదారులకు మద్దతు ఇవ్వడానికి ఇప్పుడు మనం వేసే ప్రతి అడుగు మనల్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామి రాష్ట్రంగా, క్లీన్ ఎనర్జీకి హబ్‌గా నిలబెట్టడానికి దోహదపడుతుంది. కలసికట్టుగా ఎదుగుతూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిద్దాం. కాలుష్య వారసత్వాన్ని వదిలేసి భవిష్యత్ తరాలకు క్లీన్ ఎనర్జీని అందిద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచి తెస్తాం

త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచి తీసుకువస్తాం. దాని ప్రారంభానికి ప్రధాని మోదీని రాయలసీమకు ఆహ్వానిస్తాం. ప్రధాని ఎంతో పనివత్తిడిలో ఉన్నప్పటికీ ఇటీవల అమరావతి పనుల పునఃప్రారంభానికి రాష్ట్రానికి వచ్చారు. ఏపీ ప్రజల అన్ని కోర్కెలను ప్రధాని మోదీ తీరుస్తున్నారు. దేశంలో రాబోయే అయిదేళ్లలో 500 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ సాధించాలన్న లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. 2014 రాష్ట్రవిభజన తర్వాత మనల్ని కట్టుబట్టలతో హైదరాబాద్ నుంచి గెంటేశారు, అప్పుడు చంద్రబాబు రాష్ట్రప్రజలందరినీ ఒప్పించి అభివృద్ధి వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. ఆనాడే అనంతపురానికి కియా, జాకీ వంటి పరిశ్రమలను తెచ్చారు, కర్నూలుకు పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు తెచ్చాం. ఒక్క అవకాశం మాయలోపడి

- (మిగతా వివరాలు 7లో)

# దేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి రెన్యూ!






(6 పేజీ తరువాయి)

జగన్‌కు అధికారం ఇచ్చినందుకు రాష్ట్రం దారితప్పింది. ముఖ్యంగా గత అయిదేళ్లలో ఏపీ యువత తీవ్రంగా నష్టపోయారు. అయిదేళ్లలో కనీసం రాష్ట్రంలో గుంతలు కూడా పూడ్చలేదు. మేము దావోస్ వెళ్లినపుడు రాయలసీమలో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుచేసేందుకు సుమంత్ సిన్హా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో టిసిఎస్, టాటా ఎనర్జీ సంస్థలను నెలకొల్పేందుకు టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ అంగీకరించారని మంత్రి లోకేష్ తెలిపారు.

## బడా పరిశ్రమల రాకకు చంద్రబాబు బ్రాండే కారణం

నేను ఢిల్లీ వెళితే అక్కడ మీడియా ప్రతినిధులు మీ పొరుగు రాష్ట్రాలకు హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరు ఉన్నాయి, మీకు ఏమి ఉందని నన్ను అడిగారు. మాకు చంద్రబాబు బ్రాండ్ ఉందని చెప్పాను. ఆ బ్రాండ్ వల్లే నేడు రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా ఇంతదూరం వచ్చారు. టిసిఎస్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రానికి రావడానికి ఆ బ్రాండే కారణం. రాష్ట్రంలో యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో భాగంగానే రెన్యూ ప్రాజెక్టును తెచ్చాం. దీనిద్వారా 10వేలమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. మెగా డిఎస్సీ ద్వారా వచ్చే నెలలోనే 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీచేస్తాం. రెన్యూ వంటి పెద్ద పరిశ్రమలను స్థానిక ప్రజలు ఆహ్వానించాలి. ఇటువంటి సంస్థల వల్ల మన బిడ్డలకు ఉద్యోగాలు లభిస్తాయి. రాబోయే అయిదేళ్లలో 78 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ సాధించాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటుచేసే సంస్థలతో ఇక్కడే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను నెలకొల్పి, స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలిచ్చే బాధ్యత తీసుకుంటాం. గత అయిదేళ్లలో ఒక్క మెగావాట్ అదనపు విద్యుత్ కూడా రాష్ట్రంలో తయారుకాలేదు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతో రెన్యూ వంటి సంస్థలను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. ఇక్కడ తయారయ్యే విద్యుత్ కేవలం మన రాష్ట్రానికేగాక యావత్ దేశానికి అందుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## పారిపోయిన పరిశ్రమలన్నీ తిరిగి వస్తున్నాయ్: మంత్రి గొట్టిపాటి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ దావోస్‌లో రెన్యూ ఛైర్మన్‌తో చర్చలు జరిపి ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ ఇక్కడకు వచ్చేలా చేశారన్నారు. దీనిద్వారా స్థానిక యువత, రైతులకు మేలు జరుగుతుంది. జగన్ పాలనలో ఒక్క మెగావాట్ అదనపు విద్యుత్ రాష్ట్రంలో ఉత్పత్తి కాలేదు. ఇందుకు ఆయన సిగ్గుపడాలి. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగానికి మళ్లీ గత వైభవం వచ్చింది. దేశంలో 500 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ సాధించాలన్నది ప్రధాని మోదీ లక్ష్యమైతే, అందులో 100 గిగావాట్లు ఏపీలోనే సాధించాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పం. టాటా పవర్ సంస్థ త్వరలో 7వేల మెగావాట్ల సామర్థ్యంతో రూ.50వేలకోట్ల విలువైన రెన్యువబుల్ ఎనర్జీ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతోంది. గత ప్రభుత్వంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగివస్తున్నాయి. 11నెలల కూటమి పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాం. దేశంలో ఎక్కడా లేనంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్నాం. యువగళంలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల సాధనకు ఆయన చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ప్రకాశం జిల్లాలో ఇటీవల రిలయన్స్ సంస్థ 65వేల కోట్ల విలువైన సిబిజి ప్లాంట్లకు శ్రీకారం చుట్టింది. ఇక్కడ రెన్యూ సంస్థ ఏర్పాటుచేసే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ వల్ల రైతులు, యువతకు మేలు జరుగుతుంది. సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తిచేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని రెన్యూ సంస్థకు మంత్రి రవికుమార్ విజ్ఞప్తిచేశారు.

## మోదీ, చంద్రబాబు ఆశయ సాధనలో భాగస్వాములం అవుతాం: సుమంత్ సిన్హా

రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ... రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో కొత్త శకానికి నాంది పలికామన్నారు. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, ప్రగతిశీల పాలన, దృఢమైన సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు వెళ్తోంది. ఏపీ అద్భుతమైన ట్రాన్స్ మిషన్ కనెక్టివిటీ, సౌర, పవన వనరులను సమృద్ధిగా కలిగి ఉంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి సీఎం చంద్రబాబు విజన్ తోడైంది. మౌలిక సదుపాయాల కల్పన, సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రాధాన్యతనిస్తున్నారు. 2030 నాటికి 500 +ఔ శిలాజేతర ఇంధన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఆశయ సాధనలో భాగస్వాములు కావడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అందులో భాగంగానే రాష్ట్రంలో పెద్ద ఎత్తున పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ముందుకు వచ్చాం. ఏపీలో సింగిల్ విండో అనుమతులు, ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపుతున్నాయి. ఇక్కడ రూ.22వేల కోట్లతో ఏర్పాటుచేస్తున్న ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ భారతదేశంలోనే అతిపెద్దది. ఈ ప్రాజెక్టు ద్వారా 10వేలమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఏపీలోని 10 సైట్‌లలో రెన్యూ సంస్థ 717 వీఔ ఆపరేషనల్ విండ్ కెపాసిటీ, 60 వీఔ సోలార్ కెపాసిటీ పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ ఆధారిత ఇంధనాన్ని అభివృద్ధి చేయడానికి మా కంపెనీ సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 78.5 +ఔ సౌర, 35 +ఔ పవన విద్యుత్, 25 +ఔష్ట్ర బ్యాటరీ శక్తి నిల్వ సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తాం. మేం ఏర్పాటుచేసే ప్రాజెక్టు ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టు తమదిగా భావించి స్థానిక రైతాంగం సహకరించాలి. మేం స్థాపించే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ వల్ల యావత్ ప్రపంచం ఏపీ వైపు చూస్తోందని సుమంత్ సిన్హా అన్నారు.

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... రెన్యూ సంస్థ బేతపల్లికి రావడం ఈ ప్రాంత రైతుల అదృష్టం అన్నారు. ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు రూపంలో రైతులకు రావడమేగాక వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని రెన్యూ సంస్థను చంద్రబాబు, లోకేష్ ఇక్కడకు రప్పించారు. ప్రస్తుతం 2వేల ఎకరాల్లో కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నారు, దీనిని 5వేల ఎకరాల వరకు విస్తరించే అవకాశం ఉంది. రైతులు, స్థానిక యువత ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెన్యూ సంస్థ సిఇఓ బలరాం మెహతా తదితరులు పాల్గొన్నారు.











# ఇబ్బందులు తీర్చి అండగా ఉంటా

- **వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా**
- **అనంతపురం జిల్లా గుత్తిలో మంత్రి లోకేష్ 64వ ప్రజాదర్బార్**
- **అందరినీ ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి**
- **ప్రతి ఒక్కరినీ ఆదుకుంటానని మంత్రి భరోసా**









గుత్తి (చైతన్యరథం): అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. తన రెండో రోజు పర్యటనలో గుత్తి సమీపంలోని రామరాజుపల్లెలో శుక్రవారం ఉదయం 64వ ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి నారా లోకేష్... వారిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గురువారం కూడా గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయం సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ 63వ ప్రజాదర్బార్ నిర్వహించారు. పెద్దఎత్తున తరలివచ్చిన సామాన్య ప్రజానీకం, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు కాజేశారు, చర్యలు తీసుకోండి

అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నెలకొండ గ్రామ వైసీపీ సర్పంచ్ భర్త జయరామిరెడ్డి...గ్రామానికి మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.16 లక్షలను ఎలాంటి పనులు చేయకుండానే స్వాహా చేశారని, విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సింగాడి శ్రీనివాసులు అనే వ్యక్తి మంత్రి లోకేష్‌ని కలిసి ఫిర్యాదు చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వంశపారపర్యంగా తమకు సంక్రమించిన భూములను కబ్జాదారుల నుంచి కాపాడాలని గుత్తి పట్టణానికి చెందిన మంగల రంగనాయకులు విజ్ఞప్తి చేశారు. కరిడికొండ రెవెన్యు గ్రామంలో మా కుటుంబానికి 6.50 ఎకరాల భూమి ఉంది. అయితే బేతాపల్లికి చెందిన కిష్టన్న అనే వ్యక్తి నకిలీపత్రాలు సృష్టించి అధికారులతో కలిసి మా భూమిని ఆక్రమించారు. విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అనంతపురం జిల్లా పామిడి మండలం సాలూరులో తమ పట్టా భూమి 1.24 ఎకరాలను ఆన్ లైన్ చేయాలని గ్రామానికి చెందిన పి.నారాయణ విన్నవించారు. తమ తండ్రి నుంచి సంక్రమించిన వ్యవసాయ భూమికి పాస్ పుస్తకం కోసం అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తమ ఊరి పొలాలకు వెళ్లేందుకు ఉపాధి హామీ పథకం కింద మట్టి రోడ్డు నిర్మించాలని పామిడి మండలం సాలూరు గ్రామానికి చెందిన ఎన్.కృష్ణ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నెలకొండలో 2016-18 మధ్య కాలంలో 30 మందికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పూర్తైన ఇళ్లకు ఇప్పటివరకు బిల్లులు మంజూరుకాలేదని జి.శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ సానుభూతిపరులనే నెపంతో గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు నిలిపివేసిందని మంత్రి దృష్టికి తీసుకువ్చచారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్ గా పోటీచేసిన తనపై అక్రమ కేసు నమోదు చేసి వేధింపులు గురిచేశారని, తనపై నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని అనంతపురం జిల్లా పామిడి మండలం సాలూరుకు చెందిన ఎస్.దేవేంద్రరెడ్డి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయాలని అనంతపురానికి చెందిన ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

అనంతపురం జిల్లా పామిడి మండలం తంబళ్లిపల్లిలోని పుల్లేటి వాగు వల్ల వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో పుల్లేటి వాగుపై మండల కేంద్రానికి వెళ్లే దారి నరకప్రాయంగా మారుతోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రతతో పాటు నెలవారీ వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం ఏరూరులో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని కోనంకి మహేష్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.



రాష్ట్రంలో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ గ్రామ, వార్డు సచివాలయం ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పెండింగ్ డీఏలను చెల్లించడంతో పాటు నోషనల్ ఇంక్రిమెంట్లపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.












# అనంతపురంలో లోకేష్‌కు నీరాజనాలు

అనంతపురం (చైతన్యరథం): అనంతపురంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు జనం నీరాజనాలు పలికారు. గంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌కు శుక్రవారం శంకుస్థాపన చేసిన అనంతరం అనంతపురం చేరుకున్న మంత్రి లోకేష్‌కు తపోవనం సర్కిల్‌లో ఘనస్వాగతం లభించింది. టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజలు కూడా మంత్రి లోకేష్‌ను చూసేందుకు భారీగా తరలిచ్చారు. రోడ్ల పక్కన నిలబడి పూలు జల్లుతూ అభిమానం చాటుకున్నారు. అంతకుముందు గుంతకల్లు నియోజకవర్గం యంగన్నపల్లిలోనే మంత్రి లోకేష్‌కు పార్టీ నాయకులు, శ్రేణులు ఘనస్వాగతం పలికారు.






















## ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహా వేడుకకు హాజరైన మంత్రి లోకేష్



అనంతపురం (చైతన్యరథం): కల్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. అనంతపురం నగరం శ్రీనగర్ కాలనీలోని జీఎంఆర్ కాంపౌండ్‌లో శుక్రవారం జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులు శ్రీచరిత, రాహుల్ ఆదిత్యలను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎస్.సవిత, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





### నేడు 'అనంత' తిరంగా యాత్రలో మంత్రి లోకేష్

అనంతపురం (చైతన్యరథం): పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు భారతసైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో మనదేశ సైన్య శౌర్యపరాక్రమాలకు అభినందనలు తెలిపేందుకు అనంతపురం నగరంలో శనివారం జరిగే తిరంగా యాత్రలో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. నగరంలోని టవర్ క్లాక్ సెంటర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు కూటమి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర జరగనుంది. ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో నగర ప్రజలు పాల్గొని భారత సాయుధ దళాలకు కృతజ్ఞతలు తెలియజేయనున్నారు.



## కేఎమ్ జాకీవుల్లా కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ పరామర్శ

**- కుటుంబానికి అండగా ఉంటానని భరోసా**





అనంతపురం (చైతన్యరథం): ఇటీవల మరణించిన అనంతపురం టీడీపీ మైనార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జాకీవుల్లా కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. అనంతపురంలోని ఆయన నివాసానికి శుక్రవారం వెళ్లిన మంత్రి.. ముందుగా జాకీవుల్లా చిత్ర పటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం జాకీవుల్లా తండ్రి, మాజీ ఎంపీ కేఎమ్ సైఫుల్లా, జాకీవుల్లా కుమారుడు కేఎమ్ అర్షదుల్లా, జాకీవుల్లా సోదరుడి కుమారుడు కేఎమ్ అర్ఫతుల్లాతో పాటు ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. జాకీవుల్లా పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సైఫుల్లా కుటుంబానికి పార్టీకి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జాకీవుల్లా మృతిపట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- మిర్చి, పొగాకు, కోకో రైతులకు గిట్టుబాటు ధరల కల్పనకు చర్యలు
- ఉల్లి గడ్డకి, ఆలు గడ్డకి తేడా తెలియని జగన్‌కు.. పంట ధరల వివరాలు ఎలా తెలుస్తాయి
- మద్యం కుంభకోణం నుండి దృష్టి మళ్లించేందుకే ధరలపై అసత్య ప్రచారం
- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తున్నా జగన్ రెడ్డి మాత్రం అలవాటైన రీతిలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండకు, వానకు, చలికి భయపడని రైతన్న.. నేడు రాజకీయ ప్రయోజనాలకోసం వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలు చూసి భీతిల్లుతున్నాడని ధ్వజమెత్తారు. మద్యం కుంభకోణంలో తాడేపల్లి ప్యాలెస్ పెద్దల గురించి బయటకు వస్తున్న వాస్తవాలనుండి దృష్టి మళ్లించేందుకు.. పంటలకు గిట్టుబాటు ధర లేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవంటూ బెంగళూరు ప్యాలెస్ నుంచి జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. జాతీయంగా, అంతర్జాతీయంగా పొగాకు, మిర్చి, కోకో ధరలు తగ్గినప్పటికీ రైతులకు నష్టం జరగకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా జగన్ రెడ్డి మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేస్తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. హెచ్‌డీ, బర్లీ పొగాకును క్వింటా కనీసం రూ.12,500 కు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చి పొగాకు రైతులకు అండగా నిలబడితే.. జగన్ రెడ్డి మాత్రం తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. జీపీఐ, ఐటీసీ సంస్థలు తక్షణమే 20 మిలియన్ కిలోలు కొనుగోలు ప్రారంభించిన విషయం బెంగళూరులో కూర్చుంటే జగన్‌కు ఎలా కనిపిస్తుంది. పొగాకు రైతులకు అండగా డైలీ బేసిస్‌పై కొనుగోలు మానిటరింగ్‌కు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా సమీక్ష చేస్తూ.. పొగాకు రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటోంది. వచ్చే సీజన్ నాటికి అంతర్జాతీయ డిమాండ్, ధరలను ముందస్తు అంచనాలు వేస్తూ హెచ్‌డీ, బర్లీ పొగాకు సాగు విస్తీర్ణం ఏ స్థాయిలో చేపట్టాలి అనే విషయంపై గ్రామస్థాయి వరకు సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**కోకో రైతులకు చేయూత**

కిలో కోకో గింజలను రూ.500లకు కొనుగోలు చేసేలా మాండలీస్‌తో పాటు అన్ని సంస్థలకు ప్రభుత్వం నిర్దిష్టమైన ఆదేశాలిచ్చింది. ఈ విషయంలో ఎటువంటి రాజీ లేదు. కోకో సాగు వ్యాల్యూ అడిషన్ కోసం పూర్తి స్థాయిలో ప్రణాళిక సిద్ధం చేయాలని ఉద్యానవనశాఖను ఆదేశించాం. ఆయిల్ పామ్ మాదిరిగా కోకోకి కూడా ఒక ప్రత్యేక ధరల విధానాన్ని రూపొం దించి, రైతులకు లాభదాయకమైన ధర కల్పించా మన్నారు. ఈ విధంగా కృషిచేస్తుంటే జగన్ బెంగళూరు ప్యాలెస్ నుంచి నీచ రాజకీయాలు చేస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మిరప రైతుకు అండగా**

అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీల ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించిన మిరప రైతుల జాబితాను రూపొందించి వారు పొందిన ధరలు, జరిగిన నష్టాలను విశ్లేషించి వారికి ప్రభుత్వం సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే సూచించారు. ఇందులో మధ్యవర్తుల్ని తొలగించి, రైతుల జాబితా మాత్రమే సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. తద్వారా నేరుగా సహాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



## దివ్యాంగులకు గుర్తింపు కార్డులు

**- మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌తో సదరం స్లాట్ బుకింగ్**
**- స్లాట్ బుకింగ్ రోజు నుంచి నెల రోజుల్లో సదరం సర్టిఫికెట్లు**
**- అధికారులతో సమీక్షలో మంత్రి డోలా**

అమరావతి (చైతన్యరథం): దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, పీఎంజేఏవై వందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.... గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్ కి చర్యలు చేపట్టాలన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలి. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివరాలు ఉంటాయి. గుర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ పీఎంజేఏవై వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రాజశేఖర్‌కు ఘన సన్మానం

**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు**





అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) చైర్మన్‌గా నియమితులైన ఎస్.రాజశేఖర్‌ని టీడీపీ కేంద్ర కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలోని నాలెడ్జ్ సెంటర్, ప్రోగ్రామ్స్ కమిటీ, ఓటర్ వెరిఫికేషన్, తదితర విభాగాలకు చెందిన సిబ్బంది రాజశేఖర్‌కి శుక్రవారం శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. సిబ్బంది ఏర్పాటు చేసిన కేకును రాజశేఖర్ కట్ చేశారు. నాలెడ్జ్ సెంటర్ చైర్మన్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మానం కార్యక్రమంలో మాల్యాద్రి మాట్లాడుతూ.... రాజశేఖర్ కష్టానికి పార్టీ సముచిత స్థానాన్ని ఇచ్చిందన్నారు. తెలుగుదేశంపార్టీ బీసీల పార్టీ అనే విషయాన్ని రాజశేఖర్‌కి సముచిత పోస్టును ఇచ్చి మరోసారి నిరూపించిందన్నారు. అసెంబ్లీ స్పీకర్‌గా బీసీ సామాజికవర్గానికి చెందిన అయ్యన్నపాత్రుడిని, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల నారాయణను, ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా పీఎస్ మునిరత్నంను, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ గా వి.కృష్ణయ్యను నియమించి బీసీలకు పెద్దపీట వేసి, టీడీపీ బీసీల పక్షపాతి అని ఇప్పటికే నిరూపించుకుందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం చేర్చిన లక్షలాది దొంగ ఓట్లను రాజశేఖర్, ఆయన సిబ్బంది అత్యంత చాకచక్యంతో గుర్తించి, వాటిని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి దొంగ ఓట్లను నిరోధించారన్నారు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు, కూటమి అభ్యర్థులకు మంచి మెజార్టీ వచ్చేందుకు రాజశేఖర్ చేసిన కృషికి దక్కిన ఫలితమే ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ పదవి అన్నారు. ఈ పదవిలోనూ రాజశేఖర్ బాగా రాణించాలని, విద్యారంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. అన్ని దానాల్లో విద్యాదానం అత్యంత గొప్పదని, విద్యారంగంలో కీలకమైన పదవిని పొందిన రాజశేఖర్ విద్యను వ్యాప్తి చేయడంలో తన వంతు పాత్ర పోషించాలని కాంక్షించారు.

అనంతరం శాసన మండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ...సమయంతో సంబంధం లేకుండా అర్ధరాత్రి కూడా పార్టీకోసం, ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కోసం రాజశేఖర్ చేసిన కృషి కొనియాడదగినదని, ఆదర్శనీయమని పేర్కొన్నారు. కష్టపడే వారికి పార్టీలో ఎప్పుడూ సముచిత గౌరవం దక్కుతుందని చెప్పడానికి రాజశేఖరే ప్రత్యక్ష నిదర్శనమని తెలిపారు.

ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రాజశేఖర్ మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు చేసిన కఠోర శ్రమను గుర్తించిన పార్టీ.. ఈ అవకాశం ఇచ్చిందన్నారు. సామాన్యుడినైన తనకు చైర్మన్ పదవి దక్కడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వంలో ఉన్నా పార్టీకి, ప్రభుత్వానికి సమానంగా సేవలందిస్తానన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలందించి మంచి పేరు తెచ్చుకుంటానని రాజశేఖర్ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయ సిబ్బందికి రాజశేఖర్ స్వీట్లు పంచి తమ సంతోషాన్ని పంచుకున్నారు. పార్టీ కార్యాలయ సిబ్బంది మొత్తం రాజశేఖర్‌కి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యాలయ మేనేజర్ పి.శ్రీకాంత్, ప్రోగ్రామ్స్ కమిటీ కోఆర్డినేటర్ నున్న రాంబాబు, నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ డీఎన్ఏలోనే మోసం, దగా



- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం
- పూర్తికాని ప్రాజెక్ట్‌ల ప్రారంభం పేరుతో మోసం
- నేడు సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో చకచకా పనులు
- వంచనకు, వాస్తవానికి ప్రజలు తేడా తెలుసుకోవాలి
- పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాళ్ల పనులు పరిశీలించిన మంత్రి



చిత్తూరు (చైతన్యరథం): చెయ్యని పనులు చేశానని చెప్పడం, పూర్తికాని పనులు ప్రారంభించడం, ప్రజల్ని వంచించడం జగన్ నైజమని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో హంద్రీ నీవా ప్రాజెక్టు పనుల్లో భాగమైన పుంగనూరు బ్రాంచ్ కెనాల్, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ అక్కడి పనుల వాస్తవ రూపానికి, జగన్ ఆనాడు చేసిన దానికి అసలు పొంతన లేకపోవడంతో మోసం, దగా జగన్ డీఎన్ఏ లోనే ఉన్నాయనే విషయం మరోసారి బయటపడిందని విమర్శించారు. వైసీపీ హయాంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పై సినిమా సెట్టింగ్‌లు వేసి నీళ్లు వదలడాన్ని జగన్ వంచనకు పరాకాష్టగా మంత్రి అభివర్ణించారు. కాలువకు నీళ్లు వదిలే బటన్ నొక్కి జగన్ హెలిపాడ్ దగ్గరికి వెళ్లే లోపే ట్యాంకర్లతో తీసుకొచ్చి నిల్వ చేసిన నీళ్లు ఇంకిపోవడం ప్రజలంతా కళ్ళరా చూసారని మంత్రి గుర్తు చేశారు. ఈ సంఘటన రాష్ట్ర ప్రజలంతా కూడా చూడటం, జగన్ నవ్వుల పాలవ్వడం ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేదని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు.

నేడు కూటమి ప్రభుత్వ కృషితో, రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధతో పనులన్నీ వాస్తవ రూపం దాలుస్తున్నాయని మంత్రి తెలిపారు. జగన్ హయాంలో సినిమా సెట్టింగులు వేస్తే, కూటమి ప్రభుత్వం నేడు భారీ స్థాయిలో యంత్రాలు తరలించి నిజాయితీగా నీళ్లు తీసుకొచ్చేలా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని కళ్లారా చూస్తున్న స్థానికులు వంచనకు, వాస్తవానికి మధ్య తేడా గమనించాలని నిమ్మల కోరారు.

**వెలుగొండపై మరో మోసం**

ఇంకా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, రెండేళ్లపాటు పనులు చేస్తే గాని పూర్తవ్వని, వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నానంటూ జగన్ మోసం చేశారన్నారు. జగన్ చెప్పిన అబద్ధాలు ఒక రికార్డుగా పేర్కొవచ్చని మంత్రి రామానాయుడు ఎద్దేవా చేశారు. నాడు రాష్ట్రంలో పెద్ద మంత్రిగా చక్రం తిప్పిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయడంపై శ్రద్ధ లేదు గానీ, ప్రజల సొమ్మును లూటీ చేయటంపై మాత్రం ప్రత్యేక శ్రద్ధ పెట్టాడని విమర్శించారు. ఆయన చేసిన అకృత్యాలకు, అరాచకాలకు ఎన్‌జీటీ రూ.100 కోట్లు జరిమానా విధించిందని మంత్రి నిమ్మల వివరించారు. ఆయన అవినీతి ఏ స్థాయిలో ఉందో దీన్నిబట్టే అర్థమవుతుందని మంత్రి నిమ్మల విమర్శించారు. అటవీ శాఖ మంత్రిగా ఉండి కూడా పర్యావరణ అనుమతులు తీసుకోలేని ఆయన బాధ్యతారాహిత్యాన్ని మంత్రి నిమ్మల నిలదీశారు. ఇలాంటి వ్యక్తికి రాజకీయాల్లో ఉండే అర్హత, ప్రజా జీవనంలో కొనసాగే నైతికత లేవని స్పష్టం చేశారు.

# 10 జిల్లాల డీసీహెచ్‌ఎస్‌లు మార్పు

## పనితీరు ఆధారంగా చర్యలు - ఆరోగ్య మంత్రి సమీక్ష అనంతరం నిర్ణయం




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పది జిల్లాలకు కొత్త డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్)లు నియమితులయ్యారు. పాత డీసీహెచ్ఎస్‌ల పనితీరు సరిగా లేనందున ఈ మార్పులు జరిగాయి. అల్లూరి సీతారామరాజు, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, తిరుపతి, నంద్యాల, శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాలకు కొత్త డీసీహెచ్ఎస్‌లను నియమించారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లాల వారీగా ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరును గత మంగళవారం సమగ్రంగా సమీక్షించారు. కొన్ని జిల్లాల పనితీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో.. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డా. సిరి 10 జిల్లాల డీసీహెచ్ఎస్ లను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆయా జిల్లాలో సెకండరీ ఆసుపత్రుల పనితీరుపై తరచుగా సూచనలు, హెచ్చరికలు చేసినా మార్పు రాలేదని, దీంతో డీసీహెచ్ఎస్ లను మార్చవలసి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 243 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాంతీయ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు సెకండరీ వైద్య సేవలను అందిస్తున్నాయి

ఆయా జిల్లాల్లోని సెకండరీ ఆసుపత్రులు ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పర్యవేక్షణ చేయటం డీసీహెచ్ఎస్‌ల ప్రధాన బాధ్యత. దీనితో పాటు సంస్థాగత ప్రసవాలు పెంపు, సిజేరియన్ ఆపరేషన్స్ తగ్గింపు, రోగ నిర్ధారణ పరికరాల పూర్తి వినియోగం, లక్ష్యాల మేరకు శాస్త్ర చికిత్సలు చేయడం, ఆరోగ్య సేవలన్నీటిని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద నమోదు అయ్యేలా చూడటం కూడా వారి బాధ్యత.

# కాకాణికి సుప్రీంలో చుక్కెదురు

## *ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్*



న్యూఢిల్లీ: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట దక్కలేదు. కాకాణి ముందస్తు బెయిల్‌కు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. క్వార్ట్జ్ అక్రమాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగం, అట్రాసిటీ కేసులో కాకాణి ఏ1గా ఉన్నారు. దాదాపు రెండు నెలలుగా పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలోనూ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం కాకాణి పిటిషన్ వేయగా.. అక్కడ కూడా నిరాశే ఎదురైంది. కాకాణికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. శుక్రవారం విచారణకు వచ్చింది. కాకాణి తరఫున ప్రముఖ న్యాయవాది, హైకోర్టు మాజీ న్యాయమూర్తి దామా శేషాద్రి నాయుడు, అభినవ్ వాదనలు వినిపించారు. అయితే సుప్రీంకోర్టు కూడా కాకాణికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ.. పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. విత్ డ్రా చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కాకాణి తరుపు న్యాయవాదులు బతిమిలాడినప్పటికీ సుప్రీం ధర్మాసనం కరుణించలేదు. తన క్లయింట్ కు ఎలాంటి నేరచరిత్ర లేదని కోర్టును నమ్మించేందుకు కాకాణి తరఫు న్యాయవాదులు ప్రయత్నం చేశారు. అయితే కాకాణి నేరచరిత్రను ప్రభుత్వ న్యాయవాది ఆధారాలతో సహా కోర్టుకు నివేదించారు. దీంతో కాకాణి న్యాయవాదులపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ దశలో బెయిల్ పిటిషన్‌ను వాపస్ తీసుకుంటామని కాకాణి న్యాయవాది అభ్యర్థించారు. కేసు తీవ్రత, 7 వారాలుగా పరారీలో ఉండటం తదితర కారణాల నేపథ్యంలో కాకాణి న్యాయవాది వినతిని తిరస్కరించి బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు డిస్మిస్ చేసింది.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019-24 మధ్య క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. క్వార్ట్జ్ అక్రమాల్లో కాకాణి హస్తం ఉందంటూ అప్పట్లోనే మాజీ మంత్రి, ప్రస్తుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక కాకాణిపై కేసు నమోదు అవడంతో ఆయనను అరెస్ట్ చేసేందుకు పోలీసులు పలు మార్లు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కాకాణి పోలీసులకు దొరక్కుండా తప్పించుకుని తిరుగుతున్నారు. కాకాణికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించడంతో ఇక ఆయన అరెస్ట్ తప్పదనేది స్పష్టమవుతోంది.

## మద్యం కుంభకోణం..

# ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్



అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నాటి సీఎంఓ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు శుక్రవారం సాయంత్రం ప్రకటించింది. వీరిద్దరూ ఏ31. ఏ32 నిందితులుగా ఉన్నారు. శనివారం ఉదయం విజయవాడ ఏసీబీ కోర్టులో వీరిని హాజరు పరచనున్నారు. మరోవైపు మందస్తు బెయిల్ కోసం వీరు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో.. వీరి అరెస్ట్ అనివార్యమైంది.

ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ వీరు దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేస్తూ.. పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. వీరికి గతంలో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ తీర్పును ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ పార్టీవాలా ధర్మాసనం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. రెగ్యులర్ బెయిల్‌కు అప్లై చేస్తే నిబంధనలు, మెరిట్స్ ప్రకారం హైకోర్టు, ట్రయల్ కోర్టులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

జగన్ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యాన్ని విక్రయించారు. అలాగే మద్యం కొనుగోళ్లు డిజిటల్ చెల్లింపులు కాకుండా.. నేరుగా నగదు చెల్లించి విక్రయాలు జరిగాయి. ప్రభుత్వ దుకాణాల పేరుతో సొంత బ్రాండ్లు, కమీషన్లు ఇచ్చిన కంపెనీలకు చెందిన బ్రాండ్ల మద్యం అమ్మకాలు జరిపారు. ఈ మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయల దోపిడీ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా.. నాసిరకం మద్యం కారణంగా.. వేలాది మంది మరణించారు. ఈ కుంభకోణంపై ప్రస్తుతం సిట్ విచారణ జరుగుతోంది. ఈ మద్యం కుంభకోణం వ్యవహారంలో పాత్రదారి, సూత్రధారి అయిన రాజ్ కసిరెడ్డి.. గోవా నుంచి హైదరాబాద్‌కు మారుపేరుతో రావడంతో.. అతడిని శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదీకాక.. ఈ మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియా అంతా రాజ్ కసిరెడ్డి అని వైసీపీ మాజీ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మీడియా ఎదుట ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరిన్ని అరెస్టులు తప్పవనే చర్చ జరుగుతోంది.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



మక్కువ (చైతన్యరథం): గిరిజన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం మక్కువ మండలం అనసభద్ర పంచాయతీ పరిధిలో మూలవలస గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ పరిధిలోని మూలవలస, గుంటభద్ర, పనసభద్ర, మెండంగి, చిలకమెండంగి, బందమెండంగి, దుగ్గేరు తదితర గ్రామాలకు చెందిన 150 కుటుంబాలకు పైగా గిరిజన ప్రజలు తెదేపాలో చేరగా, వారిని కండువ వేసి ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తెదేపా అండగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సమావేశానికి ముందు మూలవలస గ్రామదేవత గంగమ్మతల్లి ఘటాలను ఆమె దర్శించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి అమ్మవారికి చీరను సమర్పించి ఘటాలను తలపై మోశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు గుళ్ల వేణుగోపాల నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**

గ్రామీణ ప్రాంత ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం తోణాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామస్తులకు ప్రాథమిక వైద్య సదుపాయాలు, బాలింతల సంరక్షణ, టీకాలు, సాధారణ వైద్య పరీక్షలు వంటి సేవలు అందుబాటులో ఉండబోతున్నాయని వివరించారు. అత్యంత కీలకమైన ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి మద్దతుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో ఘనంగా తిరంగా ర్యాలీ





పార్వతీపురం (చైతన్యరథం): మన భారతదేశం కోసం అనునిత్యం శ్రమిస్తూ ప్రత్యర్థులను మట్టి కరిపిస్తూ తమ ప్రాణాలను సైతం అర్పిస్తున్న భారత సైనికుల సేవలు అభినందనీయమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. భారత్ పై దాడి చేసిన పాకిస్తాన్‌ను ఆపరేషన్ సిందూర్ ద్వారా ఎదురుదాడి చేసి విజయవంతం అయిన సందర్భంగా భారత సైనికులకు మద్దతుగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాలు పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పార్వతీపురం పాత బస్టాండ్‌లో ప్రారంభించి అక్కడి నుంచి నాలుగు రోడ్ల జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాకైతే జాతీయగీతం విన్నా, జాతీయ పథకం చూసినా నాలో తెలియని ఉత్తేజం వస్తుందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన భారతీయ సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందని, ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. మన భారత ప్రభుత్వం మన జవాన్లకు అత్యాధునికరణ మిస్సయిల్స్‌ను అందించడం ఆనందంగా ఉందని, ఈ కారణం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం జరిగిందని, ఇది చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. ఇండియాతో పెట్టుకుంటే నామరూపాలు లేకుండా చేస్తామని మన సైనికులు పాకిస్తాన్‌కు ఆపరేషన్ సింధూర్ ద్వారా రుజువు చేశారన్నారు. మనం తలచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ మ్యాప్‌ను తొలగించే శక్తి ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్‌కి ప్రధాన నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరోసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. అలాగే ఈ సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, ఇదే స్ఫూర్తితో మన భారతదేశాన్ని అందరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరంగ యాత్రలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం (చైతన్యరథం): "ఆపరేషన్ సింధూర్" విజయవంతం అయిన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగ యాత్రలో మాజీ కేంద్ర మంత్రి కలిసి ఎంపీ కలిశెట్టి పాల్గొన్నారు. శుక్రవారం విజయనగరం జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో విజయనగరం రాజుగారి కోట నుండి ఘంటా స్థంభం వరకు పట్టణ ప్రజలు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా తిరంగ యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమాజీ మంత్రి రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ మంత్రి, స్థానిక శాసనసభ్యులు, టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మునిసిపాలిటీ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): మునిసిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పలాస- కాశీబుగ్గ మునిసిపాలిటీలోని మూడోవార్డు పరిధి నెహ్రూనగర్‌లో సీసీ రోడ్డు, కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే కాశీబుగ్గలో వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రామారావు, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, కౌన్సిలర్ ఆనంద్, బడ్డ నాగరాజు, నవీన్, రాంబాబు, రామకృష్ణ, సత్యం పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే నిమ్మక

పాలకొండ (చైతన్యరథం): మహిళల ఆర్థికవృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. పట్టణంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. నగర పంచాయ తీ కమిషనర్ రత్నరాజు, ఎంపీపీ బొమ్మాళి భాను, కూటమి నాయకులు కర్నేన అప్పలనాయుడు, గంటా సంతోష్, కొరికాన గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టంలోని కనోసా ఆసుపత్రి ప్రాంగణంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 90 రోజుల ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే జయ కృష్ణ ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటరమణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఉదయాన ఉదయ్‌భాస్క ర్, కూటమి నాయకుడు పి.కృష్ణమూర్తినాయుడు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి పాల్గొన్నారు.



మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక అభివృద్ధి చెంది సమాజంలో గౌరవం దక్కేలా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. భామినిలో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టుమిషన్ శిక్షణను ఆయన ప్రారంభించారు. ఘనసరలో వ్యవసాయ అధికారి సింహాచలం ఆధ్వర్యంలో వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. 50 శాతం రాయితీపై వీటిని అందించారు. టీడీపీ నాయకులు బి.రామినాయుడు, ఎం.జగదీశ్వరరావు, భూపతి ఆనందరావు, ఏ.కేశవ, రాజేష్, పి.నాగేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

# రైతులకు క్యూబిక్ మీటర్ చెరువు ఒండ్రు మట్టి రూపాయికే

రైతుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రసాయన ఎరువుల వాడకంతో చప్పగా ఉన్న నేలలను సారవంతంగా మార్చుకోడానికి బహుళ ప్రయోజనాన్ని సర్కార్ కల్పిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సొంత గ్రామాల పరిసరాల్లో ఉన్న చెరువు, జలాశయాల్లో ఒండ్రు మట్టిని పొలాల్లోకి తీసుకెళ్లడానికి సర్కార్ అనుమతి ఇచ్చింది. మట్టిని పొలాల్లో కలపడం వల్ల పంట దిగుబడి రెట్టింపు స్థాయిలో వస్తుందన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మోతాదుకు మించి వాడుతున్న రసాయన మందులు, ఎరువులకు చెక్ పెట్టడానికి ఇదొక మార్గంగా భావిస్తోంది. చెరువు, జలాశయాల్లోని ఒండ్రు మట్టిని అన్నదాతలు తమ పొలాల్లో తీసుకెళ్లడానికి కూటమి ప్రభుత్వం అనుమతిచ్చింది. ఎక్కడికక్కడ జలవనరుల శాఖ(ఎంఐ) డివిజన్ల ఈఈలకు అర్జీ చేసుకోవాలి. నిర్దేశిత ప్రాంతాల్లోని జలాశయాలు, చెరువు పరిస్థితిని బట్టి అనుమతిస్తారు. క్యూబిక్ మీటర్ ఒండ్రు మట్టిని తవ్వుకుని తీసుకెళ్లడానికి రూపాయి చెల్లించాలి. ఎప్పటికప్పుడు మట్టిని తీసుకెళ్లాలి. గుట్టగా



ఉంచకూడదు. ఒక మీటర్ లోతు దాకా మాత్రమే తవ్వుకోవాలి. జలాశయం/చెరువు కట్ట పక్కనే తవ్వకూడదని అధికారులు పేర్కొన్నారు. మండలాల ఏఈల ద్వారా ఈఈలకు దరఖాస్తు చేసుకుంటే సత్వరమే అనుమతి ఇస్తామని చెప్పారు. వాణిజ్య పరమైన అవసరాలకు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతివ్వరు.

# భారత్ మాతాకీ జై అనే నినాదాలతో మార్మోగిన అమలాపురం

అమలాపురం (చైతన్యరథం): పహల్గాం దారుణ మారణకాండలో ప్రాణాలు కోల్పోయిన మన భారతీయులకు సానుభూతిగా మరియు ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సైన్యం సాధించిన విజయానికి మద్దతుగా దేశవ్యాప్తంగా చేపడుతున్న "తిరంగా యాత్ర"లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గడియార స్తంభం సెంటర్ నుండి నల్ల వంతెన వరకు"తిరంగాయాత్ర" జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు జాతీయ జెండాలు చేతబూని భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మధుర్, డీసీఎం చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రెడ్డి సుబ్రమణ్యం, నల్లా పవన్, మోకా సుబ్బారావు, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ దేశ అత్యున్నత విజయం : మంత్రి సుభాష్

●పలువురు మాజీ జవాన్లకు ఘన సన్మానం... తిరంగ యాత్రలో పాల్గొన్న మంత్రి



కె. గంగవరం (చైతన్యరథం): ఉగ్రవాద నిర్మూలన లక్ష్యంగా భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం దేశ ఔన్నత్యానికి, దేశ సమగ్రతకు నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం దేశ సుస్థిరతకు, ఐక్యతకు నిదర్శనమని ఆపరేషన్ సింధూర్‌లో త్రివిధ దళాల శౌర్యం, ధైర్యం త్యాగాలకు అద్దం పడుతుందన్నారు. శుక్రవారం కె. గంగవరం మండలం ఎర్ర పోతవరం గ్రామంలో అమర జవాన్‌లకు ఘన నివాళులర్పిస్తూ తిరంగయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... దేశ రక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహోరాత్రులు శ్రమిస్తున్న వీర జవాన్ల సేవలు అనితర సాధ్యం అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలుగా ఎంతో సాహసోపేతంగా త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహ స్వప్నంలా నిలిచిందన్నారు. కోట్లాదిమంది భారతీయులు సగర్వంగా తలపై ఎత్తుకొని భారత్‌కు జేజేలు పలుకుతున్నారన్నారు. త్రివిధ దళాలకు అండగా నిలిచిన దేశ ప్రజలందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. తిరంగా యాత్రలో భారత్ మాతాకీ జై.. వందేమాతరం అంటూ అమర జవాన్లకు జోహార్లు అర్పించారు. ఈ తిరంగ యాత్రలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్ పలువురు అధికారులు, గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. తొలుత భారత సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసి పదవి విరమణ పొందిన జవానులు లంక సత్యనారాయణ, కే కృష్ణమూర్తి, ఏలూరి భద్రరావు, టేకుమూడి నాగేశ్వరరావులను మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, అధికారులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో పూలమాలలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

# పి.గన్నవరంలో రెండు కిలోమీటర్ల మేర సాగిన తిరంగా యాత్ర



పి గన్నవరం (చైతన్యరథం): పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఆపరేషన్ సింధూరం పోరాటం చేసిన సైనికులకు మద్దతుగా తిరంగా యాత్రను గన్నవరం అంబేద్కర్ విగ్రహం నుండి రెండు కిలోమీటర్ల మేర 1000 మంది ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు కలిసి కిలోమీటర్ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పి గన్నవరం నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు, బీజేపీ కన్వీనర్ చీకురుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు నివాళులర్పించిన ఎమ్మెల్యే యనమల దివ్య

తుని (చైతన్యరథం): ఉగ్రమూకల ఏరివేతలో అసువులు బాసిన అమర జవాన్లకు నివాళులర్పిస్తూ పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పార్క్ సెంటర్ నుంచి తిరంగా ర్యాలీని ప్రారంభించారు. మోదీ సర్కార్ ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసి ఉగ్రవాద పేరేపిత పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారంటూ మహిళలతో జాతీయ జెండాలను చేతబట్టి తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణ పురవీధుల గుండా గొల్ల అప్పారావు సెంటర్ వరకు తిరంగా ర్యాలీ కొనసాగింది. అనంతరం మానవహారంగా ఏర్పడి జయహో భారత్ నినాదాలు హోరెత్తించారు. ఈకార్యక్రమంలో యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,చైర్ పర్సన్ నార్ల భువన సుందరి,ఇనుగంటి, సత్యనారాయణ,కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,అరిగెల నర్సింహమూర్తి మల్ల గణేష్, ఆచంట సురేష్, తటవర్తి రాజా, వెలగా వెంకట కృష్ణారావు కుక్కడపు బాలాజీ ,దంతులూరి బాబు, చిటికెల శ్రీనివాసరావు పరవాడ తాత బాబు, రామచంద్ర రాజు, దంతులూరి శివరామకృష్ణ రాజు, షేక్ బాబ్జీ, ఇసాక్, కొయ్యా కేశవ్, సూరిబాబు,తమరాన సత్యనారాయణ తమరాన వరలక్ష్మీ,అనంత శేషగిరి అల్లు రాజు, మంతెన గంగాధర్,సుర్ల బోడయ్య లంక సునీల్ కూరపాటి రఘు,బోడపాటి అప్పారావు, దండెం రామకృష్ణ, బోనం చినబాబు అద్దెపల్లి బాలాజీ, లట్టాల నాగేశ్వరరావు, గెడ్డమూరి సురేష్, మొగసాల శ్రీనివాస్, లేగ శ్రావణి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పదవి... మరింత బాధ్యత పెంచింది : కె.ఎస్ జవహర్



కొవ్వూరు (చైతన్యరథం): దళితుల అభివృద్ధి సంక్షేమానికే ప్రభుత్వం ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేసిందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ అన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన జవహర్‌కు గత గురువారం కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామంలో ఘనంగా స్వాగతం పలికారు. పంగిడి నుంచి కార్లు, మోటారుసైకిళ్లపై కావవరం, దొమ్మేరు మీదుగా కొవ్వూరు వరకూ ర్యాలీ చేశారు. మార్గమధ్యలో బాబూ జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జవహర్ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. పదవి తన బరువు, బాధ్యతలు మరింత పెంచిందన్నారు. రాష్ట్రంలో వివక్షతలేని సమసమాజం స్థాపిస్తామన్నారు. గత ప్రభుత్వంలో శివరోముండనం నుంచి ఎమ్మెల్సీలు హత్యలు చేసి జైలుకు వెళ్లిన సంఘటనలు చూశామన్నారు. రాళ్ల దాడులు, భూఆక్రమణలు, కబ్జాలు చూశామని, వీటన్నింటినీ నియంత్రించడమే నా ముందున్న పెద్ద సవాలన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాఘవులు, వేగి చిన్నా, కోడూరి ప్రసాద్, పసలపూడి బోసు, పి.వి.వి.భద్రం, డా.ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, పి.కె.రంగారావు, ఆలపాటి సాయికృష్ణ, బిక్కిన ఫణీంద్ర, ఖండబట్టు విజయలక్ష్మి, చిట్టూరి వెంకటేశ్వరరావు, పిక్కినాగేంద్ర పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం చేస్తాం

● మండపేటలో ఎమ్మెల్యే జోగేశ్వరరావు ప్రజాదర్బార్



మండపేట (చైతన్యరథం): ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను సత్వరమే పరిష్కరం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తీసుకువచ్చారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండపేట నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ వేదిక ద్వారా ప్రతీ ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, రామచంద్రపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# తిరంగా యాత్రలో పాల్గొన్న మద్దిపాటి



గోపాలపురం (చైతన్యరథం): ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్థానిక ద్వారకాతిరుమల మండలం కొత్తపల్లి గ్రామంలో తిరంగా యాత్ర నిర్వహించారు. దేశ వ్యూహాత్మక వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సింధూర్' ఒక ఉదాహరణని చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతానికి ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ బలగాల సత్తా కారణాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించకపోతే పూర్తిగా అంతం కావడం ఖాయం : జ్యోతుల నెహ్రూ



గోకవరం (చైతన్యరథం): పాకిస్తాన్ వెనక్కి తగ్గితే మిగులుతుంది.. అలా కాదని ముందుగా వస్తే పూర్తిగా పతనమవుతుందని దాయాది దేశమైన పాకిస్తాన్‌ను జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ విజయోత్సవంలో భాగంగా గోకవరంలో తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 450 అడుగుల భారీ జాతీయ జెండాతో ప్రధాన రహదారి మీదుగా తిరంగా ర్యాలీ సాగింది. భారత్ మాతకు జై.. అంటూ దేశభక్తిని చాటుతూ నినాదాలతో మారుమోగింది. రాజకీయ జెండాలు ప్రమేయం లేకుండా భారీగా జాతీయ జెండాలు చేతపట్టి స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా దేవిచౌక్ వద్దకు భారీగా సాగిన తిరంగా ర్యాలీ.. దేవి చౌక్ వద్ద అమర సైనికుడు మురళి నాయక్‌కు ఘనంగా నివాళులర్పించి, మాజీ సైనికులను ఎమ్మెల్యే నెహ్రూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ... రక్షణ రంగంలో ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉన్నామని, పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించకపోతే పూర్తిగా అంతమవుతుందన్నారు. ప్రధానమంత్రి మోదీ వ్యూహరచనలతో ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పగలిగామన్నారు. దీనితో ప్రపంచ దేశాలలోని భారత ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. అగ్రరాజ్యం అధ్యక్షుడు ట్రంప్ విధించిన సెస్ తగ్గించడమే అందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని కూటమి నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# సమర్థత ప్రధాని మోదీ సొంతం : ఎంపీ కేశినేని శివనాథ్

●భారత సైన్యం శక్తి సత్తా ఎంటో పాకిస్తాన్‌కి అర్థమైంది

●తిరంగా ర్యాలీకి హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కు స్వాగతం పలికిన టీడీపీ ఎంపీ



విజయవాడ (చైతన్యరథం): భారతీయమహిళలు పిరికివాళ్లుగా భావించి చులకన చూసిన పాక్ ఉగ్రవాదులకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సరైన సమయంలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని పాకిస్తాన్ ఉగ్రవాదుల ఆటకట్టించాడని కొనియాడుతూ, ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ భారత సైనికులకు సెల్యూట్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పాకిస్తాన్ ఉగ్రవాదులకి భారత సైన్యం గట్టిగా బుద్ది చెప్పిందన్నారు. విజయవాడలో శుక్రవారం సాయంత్రం ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాలకు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సంఘీభావంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో వేలాది మంది తిరంగా ర్యాలీ నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్, ఎంపి కేశినేని శివనథ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఎమ్మెల్యేలు కొలికపూడి శ్రీనివాసరావు, గద్దె రామ్మోహన్ రావు, బొండా ఉమామహేశ్వరరావు, ముందుండి నడిపించిన ఈ ర్యాలీ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ... దేశ రక్షణ సమయంలో తన ప్రాణాల కోల్పోయిన మురళీనాయక్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వుంటాడన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత చాటి చెప్పేలా తిరంగా ర్యాలీ సాగిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడవటం చూసి ఓర్వలేక, దేశంలో విధ్వంసం సృష్టించడానికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో కలిసి పహల్గాం కుట్ర పన్నిందన్నారు.. మరోసారి పాకిస్తాన్ తోక జాడిస్తే మరింత గట్టిగా బుద్దిగా చెప్పటానికి భారత సైన్యం సిద్దంగా వుందన్నారు. ఈ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ డీఎన్ఏలోనే మోసం - దగా : మంత్రి నిమ్మల

●వంచనకు, వాస్తవానికి తేడా తెలుసుకోవాలని హితవు



పాలకొల్లు (చైతన్యరథం): చేయని పనులు చేశానని చెప్పడం, పూర్తికాని పనులు ప్రారంభించడం, ప్రజల్ని వంచించడం జగన్ నైజమని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం చిత్తూరు జిల్లా, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో హంద్రీ నీవా ప్రాజెక్టు పనుల్లో భాగంగా, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ... అక్కడి పనుల వాస్తవ రూపానికి, జగన్ ఆనాడు చేసిన దానికి అసలు పొంతన లేకపోవడంతో మోసం దగా జగన్ డిఎన్ఏలోనే ఉన్నాయని విమర్శించారు. జగన్ వంచన పాలనకు పరాకాష్ట... కుప్పం బ్రాంచ్ కెనాల్ పై ఆరోజు సినిమా సెట్టింగ్లు వేసి నీళ్లు వదలడంగా మంత్రి అభివర్ణించారు. బటన్ నొక్కి హెలిపాడ్ దగ్గరికి వెళ్లే లోపే ట్యాంకర్లతో తీసుకొచ్చి నిల్వ చేసిన నీళ్లు ఇంకిపోవడం ప్రజలంతా కళ్ళరా చూసారని మంత్రి గుర్తు చేశారు. ఈ సంఘటన రాష్ట్ర ప్రజలంతా కూడా చూడటం జగన్ నవ్వుల పాలవ్వడం ఇంకా మీరు మర్చిపోయి ఉండరని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వ కృషితో, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమపై ప్రత్యేక శ్రద్ధతో పనులన్నీ వాస్తవ రూపం దాలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జగన్ హయంలో సినిమా సెట్టింగులు వేస్తే, కూటమి ప్రభుత్వం నేడు భారీ స్థాయిలో మెషినరీతో నిజాయితీగా నీళ్లు తీసుకొచ్చేలా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని కళ్లారా చూస్తున్న స్థానికులు వంచనకు వాస్తవానికి మధ్య తేడా గమనించాలని నిమ్మల కోరారు. ఇంకా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, రెండేళ్లపాటు పనులు చేస్తే గాని పూర్తవ్వని, వెలుగొండ ప్రాజెక్టును, జాతికి అంకితం అంటూ జగన్ చేసిన మోసాల్లో, చెప్పిన అబద్దాలు ఒక రికార్డుగా పేర్కొవచ్చని మంత్రి రామానాయుడు ఎద్దేవా చేశారు. నాడు రాష్ట్రంలో పెద్ద మంత్రిగా చక్రం తిప్పిన మంత్రి కి, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయడం పై, శ్రద్ధ లేదు. గాని, ప్రజల సొమ్మును లూటీ చేయటంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాడని విమర్శించారు. ఆయన చేసిన అక్ర్యత్యాలకు, అరాచకాలకు ఎన్‌జీటి 100 కోట్లు జరిమానా విధించినట్లు మంత్రి నిమ్మల వివరించారు. అంటే, ఆయన అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతుందని ఆయన అన్నారు. అటవీ శాఖ మంత్రిగా ఉండి కూడా పర్యావరణ అనుమతులు తీసుకోలేని ఆయన బాధ్యతారాహిత్యాన్ని మంత్రి నిమ్మల నిలదీశారు. ఇలాంటి వ్యక్తికి రాజకీయాల్లో ఉండే అర్హత, ప్రజా జీవనంలో కొనసాగే నైతికత లేదని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# గుంటూరులో వర్షం... నీటమునిగిన రహదారులు



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో వర్షం కురిసింది. గుంటూరులో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులకు కొన్ని చోట్ల చెట్లు నేలకూలాయి. పలు వంతెనల కింద వర్షపు నీరు నిలిచింది. ఏటీ అగ్రహారం, నల్లచెరువు ప్రాంతాల్లో నీరు రోడ్లపైకి చేరింది. కంకరకుంట అండర్పాస్ లోపలకు వర్షపు నీరు చేరింది. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జీఎంసీ సిబ్బంది అండర్పాస్ నుంచి నీటిని బయటకు తోడుతున్నారు. పల్నాడు జిల్లాలో వర్షాలకు మిర్చి పంటకు నష్టం జరిగింది. కల్లాల్లో ఆరబెట్టిన పంట తడవటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యుద్దనపూడి-వింజనంపాడు మధ్య వాగు పొంగింది. బాపట్ల జిల్లాలో పర్చూరు వాగు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో పలుచోట్ల ఈదురుగాలులతో వర్షం కురిసింది. దీంతో తోటల్లో మామిడి నేలరాలింది. కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, బోగోలులో వర్షం పడింది. గుంటూరు జిల్లాలో వర్షాల దృష్ట్యా జీఎంసీ కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. జీఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. సమస్యలపై జీఎంసీ నంబర్ 08632345103ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగు బదిలీపై నిషేధం ఎత్తివేసిన కూటమి ప్రభుత్వం...

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. గత శుక్రవారం నుంచి జూన్ 2 వరకు రాష్ట్రంలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతి ఇస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల్లో రాష్ట్రంలోని ఆయా ప్రభుత్వ శాఖల్లో బదిలీలకు అర్హతలపై మార్గదర్శకాలు విడుదల చేసింది. ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై మే 16 నుండి జూన్ 2 వరకు నిషేధాన్ని సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# భారతదేశం సత్తాను ప్రపంచానికి చాటిన ఆపరేషన్ సిందూర్: చీఫ్ విప్ జీవీ

●తిరంగా ర్యాలీలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన




వినుకొండ (చైతన్యరథం): పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ భారతదేశం సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. భారత సైనిక శక్తి, సంకల్పానికి నిదర్శనంగా నిలిచిన ఆపరేషన్‌లో సైన్యం ధైర్యసాహసాలు, లక్ష్యాల్ని తుత్తునియలు చేసిన సాంకేతికతలపై అంతా ఆశ్చర్యపోయి చూస్తున్నారన్నారు. కశ్మీర్‌లో అమాయకులను బలితీసుకున్న ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ మేరకు సైనికులను అభినందిస్తూ శుక్రవారం వినుకొండలో భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ సమైక్యత, సమగ్రతను చాటేలా గీతాలు ఆలపించారు. భారత్ మాతాకీ జై, జైహింద్, వందేమాతరం వంటి నినాదాలు అంతటా మార్మోగాయి. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శత్రుదేశంపై ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. ఈ పోరాటంలో అమరుడైన వీరజవాన్ మురళీనాయక్‌కు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. మురళీనాయక్ కుటుంబానికి సీఎం చంద్రబాబు, ప్రభుత్వం కూడా అండగా నిలబడిందని, రూ.50 లక్షల నగదుతో పాటు 5 ఎకరాల భూమి ప్రకటించారన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆపరేషన్ సిందూర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి దేశానికి అండగా నిలబడ్డారన్నారు. 145 కోట్ల మంది భారత జాతి.. హిందూ, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీలు కుల, మతాలకు అతీతంగా తామంతా ఒక్కటేనని సమైక్యతను చాటి చెప్పారన్నారు. ఈ తిరంగా యాత్ర జాతీయ ఐక్యత చిహ్నమని, అన్నివర్గాల ప్రజల్ని ఒక్కతాటి పైకి తెచ్చి, సైన్యానికి గౌరవ వందనం, దేశభక్తిని బలోపేతం చేసే ప్రయత్నమని చెప్పారు. ఇకపై ఉగ్రవాదులు దేశంవైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా ఆపరేషన్ సిందూర్ నిర్వహించారని, ఈ పోరాటం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుతో పాటు జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, విద్యార్థులు, యువత, కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రదర్శన శివయ్య స్థూపం, కారంపూడి రోడ్డు, సురేష్ మహల్ రోడ్డు మీదుగా సాగింది.

# గుంటూరు ఛానల్ పనులు త్వరగా ప్రారంభించాలి

●విస్తరణ, భూసేకరణకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

●భూసేకరణ సర్వే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థ చేపట్టాలి

●జల వనరుల శాఖ అధికారుల సమావేశంలో పెమ్మసాని



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఛానల్ విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలి. అలాగే భూసేకరణ సర్వే పనులతో పాటు త్వరితగతిన పనులను ప్రారంభించాలి." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు ఛానల్ అభివృద్ధి పనులలో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు తగ్గట్టుగా పనులు ప్రారంభించాలని సూచిస్తూ పెమ్మసాని తన క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశమయ్యారు. గుంటూరు, పల్నాడు ప్రాంతాలకు ఉపయోగపడేలా గుంటూరు ఛానల్ విస్తరణ అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్రమంత్రి పెమ్మసాని చొరవతో 2025 - 26 బడ్జెట్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తరణ, భూసేకరణకు కలిపి రూ.400 కోట్లను నిధులను మంజూరు చేసింది. అందులో భాగంగా భూసేకరణకు రూ.75 కోట్లను, విస్తరణకు రూ.96 కోట్లను నాలుగు విడతలుగా విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం ప్రకటించింది. కాగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో త్వరితగతిన విస్తరణ భూసేకరణ పనులను త్వరగా ప్రారంభించాలని పెమ్మసాని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే భూసేకరణలో భాగంగా నాలుగు గ్రామాల్లో నిర్వహించాలని సర్వే పనులను కాంట్రాక్టు సంస్థ చేపట్టాలని అధికారులకు ఆయన తెలియజేశారు ప్రభుత్వానికి అందించాల్సిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపాలని, అభివృద్ధి పనులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాంబాబు, సూపర్ ఇండియన్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## ప్రతిరోజు వేలాదిమంది ఆకలి తీర్చే అక్షయ పాత్ర
## ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ వెల్లడి

వింజమూరు, (చైతన్యరథం): వింజమూరులోని బంగ్లా సెంటర్ సమీపంలో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఉదయగిరి శాసనసభ్యులు ప్రియతమ నేత శ్రీ కాకర్ల సురేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. పురోహితుల వేదమంత్రాల నడుమ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ పనులపై వచ్చిన వారికి స్థానిక పేదలకు ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద అన్న క్యాంటీన్ ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సహకారంతో సుమారు 61 లక్షల రూపాయలతో సుందరంగా అన్నా క్యాంటీన్ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. ఆగస్టు నెల ఆఖరుకు పూర్తి చేసేందుకు సన్నహాలు చేస్తున్నామన్నారు సుమారు 1000 మందికి, ఉదయం



అల్పాహారం. మధ్యాహ్నం రాత్రికి భోజనం ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా అన్న క్యాంటీన్ మంజూరైనందున, దీని ద్వారానే పేదలకి రుచికరమైన భోజనం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. రెవెన్యూ కార్యాలయం ముందున్న ఈ ఖాళీ స్థలంలో అవసరమైన భవనాలను నిర్మించి ఈ ప్రాంతాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, కే శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు ,బిజెపి ఉపాధ్యక్షులు పి వెంకటనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్, సర్పంచ్ నల్లగొండ రాయుడు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, వసంతరావు, దంతులూరు కిష్టయ్య, గంగ పట్ల హజరత్, దాట్ల రమణారెడ్డి కాంట్రాక్టర్ ధనంజయ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# ఊపందుకున్న అభివృద్ధి పనులు

## పర్యవేక్షిస్తున్న ధర్మవరం తండ్రీ తనయులు

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు పనులు వేగవంతమయ్యాయి. చిన్న బజార్ స్టేట్ బ్యాంక్ రోడ్డు ఎన్నో ఏళ్లుగా అద్వానంగా నిత్యం ఎంతో వేలాదిమంది లావా దేవీలతో స్టేట్ బ్యాంకు, అపార్ట్మెంట్లు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక పొంగూరు నారాయణ దృష్టికి తీసుకురావడంతో వెంటనే నిధులు మంజూరు చేశారు. దీంతో ఊపందుకున్న 47 డివిజన్ అభివృద్ధి అందులో భాగంగా రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్ల కల నెరవేరుతున్న వేళ స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, సిద్ధ కళాచారి, కల్వకుంట సుధా, మదనంబేటి కుమార్, కంచి కృష్ణ, మహిళా టీం పట్నం కవిత, కటకం హరికృష్ణ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.






# కళలతోనే సంస్కృతీ సాంప్రదాయాల మనుగడ

దర్శి, (చైతన్యరథం): మన సాంప్రదాయాలు, నాగరికత తెలియజేసే కళలు, సంస్కృతిని కాపాడడంలో ఎంతగానో దోహద పడతాయని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రముఖ సినీ నటులు ఎస్వీ రంగారావు, ఎన్టీఆర్, ఏఎన్ఆర్, రావుగోపాలరావు ప్రముఖులు నాటక రంగం ద్వారా సినిమా రంగంలోకి వచ్చిన వారేనని గుర్తు చేశారు. హరిచంద్ర నాటకంలో దర్శి నియోజకవర్గం, ముండ్లమూరు గ్రామానికి చెందిన కత్తి



కోటేశ్వరరావు హరిశ్చంద్రునిగా ఎంతో ప్రఖ్యాతిగాంచారన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావును ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ఇలాంటి నాటకాలు ప్రోత్సహించి, కవులకు, కళాకారులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా దర్శనాపురి నాటక కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కలవకొలను అనంత్, వారి కమిటీ డాక్టర్ లక్ష్మిని ఘనంగా సన్మానించారు.



# మేరా భారత్ మహాన్
# హోరెత్తిన
# తిరంగా ర్యాలీ




ఒంగోలు, (చైతన్యరథం): ఒంగోలులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు శాసన సభ్యులుదామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు కూటమి నాయకులు అందరూ కలసి ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విదార్థులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రకాశం భవనం వద్ద నుండి అద్దంకి బస్టాండ్ వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

**వింజమూరులో...**

**ఉదయగిరి** : దేశభక్తి నినాదాలతో వింజమూరు దద్దరిల్లింది. పహల్గాం ఉగ్రవాదుల దాడిలో అమరులైన భరతమాత బిడ్డలకు ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన జవాన్లకు జోహార్లు అర్పిస్తూ ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై



నిర్వహించిన తిరంగా ర్యాలీ వింజమూరులో సూపర్ సక్సెస్ అయింది. శుక్రవారం సాయంత్రం ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం, నాయకుల సారధ్యంలో దేశభక్తి కలిగిన పౌరులతో, స్థానిక బంగ్లా సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు, 100 మీటర్ల జాతీయ జెండాతో, త్రివర్ణ పథకాలను చేత భూని, భరతమాత నినాదాలను, జాతీయ గేయాలను పలుకుతూ క్రమశిక్షణగా జరిగిన తిరంగా ర్యాలీ, భరతమాత బిడ్డల ఐక్యతను సాటింది. అనంతరం పాత బస్టాండ్ లో నిర్వహించిన సభలో మాజీ జవాన్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి,మాజీ పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, గువ్వల కృష్ణారెడ్డి, చింతల శ్రీను, గణపం సుదర్శన్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, చల్లా శ్రీనివాసులు, వసంతరావు, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, వింజమూరు సర్పంచ్ నల్లగొండ సృజన, యల్లాల రఘురామిరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, కె.శ్రీనివాస నాయుడు, డాక్టర్ కే మాశిలామణి,ఉదయగిరి జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకటనారాయణ, మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర , మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పూసాల వెంగప నాయుడు, తుమ్మల కిరణ్ కుమార్ నాయుడు, జనసేన జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర , జనసేన వింజమూరు మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, కడియాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతి, యాకసిరి భవాని, ఉదయగిరి మండల కన్వీనర్ సురేంద్ర రెడ్డి, వరికుంటపాడు మండల కన్వీనర్ రసూల్ జలదంకి జనసేన నాయకులు రామ్ చైతన్య, కమతం శ్రీనివాసులు, ఇమ్రాన్, మద్దూరు గోపాల్ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి,సిడిపిఓ పద్మజా కుమారి, కలిగిరి సిఐ వెంకటనారాయణ, ఎనిమిది మండలాల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూఅధికారులు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, తెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

**రైల్వేకోడూరులో...**

**రైల్వే కోడూరు** : పట్టణంలో గాంధీ విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ఏర్పాటు చేసిన తిరంగా యాత్ర ఘనంగా జరిగింది. రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ యాత్రలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముక్కా రూపానంద రెడ్డి కి సంఘీభావం తెలిపారు. యాత్రలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని దేశభక్తిని చాటిచెప్పారు.



# రామగిరి మీదుగా తిరుపతి రైలు

**పరిటాల ఇంటికి వచ్చిన కేంద్రమంత్రులు రామ్మోహన్, సోమన్న**

**రైల్వేమంత్రికి సమస్యలు వినిపించిన ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రులు**

రాప్తాడు, (చైతన్యరథం): రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని రైల్వే సమస్యల్ని.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన రైల్వే మంత్రి సోమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అక్కడ ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పరిటాల నివాసంలో కాసేపు సమావేశం అయ్యారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌ను మంత్రి సోమన్న ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న రైల్వే విభాగానికి సంబంధించిన అంశాలపై వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నుంచి నాగసముద్రం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చైనేజ్ 171/600 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, టిడ్కో గృహాలు, రేగాటిపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. లెవల్ క్రాసింగ్ గేట్ ఏర్పాటు చేయకపోవడం వల్ల పెద్దవాళ్ళు, స్కూల్ పిల్లలు, రోజు కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కేతిరెడ్డి కాలనీ వద్ద రైలు పట్టాలపై కొన్ని దుర్ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇక్కడ లెవల్ క్రాసింగ్ గేట్ లేక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేశారు. కదిరిదేవరపల్లి రైలులో పావగడ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కంబదూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, బళ్లారి, గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరం పట్టణానికి 260 కిలోమీటర్లు దూరం చుట్టి రావాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా కంబదూరు నుంచి పేరూరు, రామగిరి మీదుగా నాగసముద్రం గేట్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే సుమారు 2వందల కిలోమీటర్లు పైగా దూరం తగ్గడంతో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అందువల్ల కంబదూరు-నాగసముద్రం మార్గంలో కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ విజ్ఞప్తులపై మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి.వీటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు, ఇతర ఎమ్మెల్యేలు పరిటాల నివాసానికి వచ్చి ఆతిథ్యం అందుకున్నారు.





# ఘనంగా సిందూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ





కర్నూలు, (చైతన్యరథం): పాకిస్తాన్ ఉగ్రమూకల పై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో ఎన్డీఏ పక్షాలు చేపట్టిన తిరంగా యాత్ర లో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన యాత్రను పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొని కొసాగించారు. కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి, ఆదోని నియోజకవం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్ గార్లతో పాటు కూటమి పార్టీల నాయకులు, కర్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భారత నరేంద్ర మోడీ గారి ఆపరేషన్ సింధూర్‌కి, వీరోచితంగా పోరాడి విజయం సాధించిన భారత త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా ఆత్మీయమైన సంఘీభావం తెలియజేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీసు వరకు

"తిరంగా ర్యాలీ"ని నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు వై.నాగేశ్వరరావు యాదవ్, కె.వి.సుబ్బా రెడ్డి, నంద్యాల నాగేంద్ర, పద్మలతా రెడ్డి, పేరపోగు రాజు, నంది మధు, జేంస్, రామాంజనేయులు, పౌల్ రాజ్ పాల్గొన్నారు.

### నందికొట్కూరులో..

**నందికొట్కూరు:** పగిద్యాల మండలం పగిద్యాల గ్రామంలోని బస్ స్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు,



మహిళలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### పెనుకొండలో...

**పెనుకొండ:** భారత దేశం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరలపై విజయవంతంగా నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్"ను పురష్కరించుకొని పెనుకొండ నియోజకవర్గ కూటమి పార్టీల నేతృత్వంలో పెనుకొండలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తిరంగా యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో భాగంగా పెనుకొండ ఎన్టీఆర్ సర్కిల్ నుండి దర్గా సర్కిల్ నుండి తెలుగు తల్లి సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు జాతీయ జెండాలు పట్టుకొని, నినాదలతో పాదయాత్రగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప నియోజకవర్గ ముఖ్య కూటమి పార్టీల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### పాణ్యంలో..

**పాణ్యం:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావంగా పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అమ్మ హాస్పిటల్ సర్కిల్ వరకు ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తిరంగ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## అందరి ఆకాంక్షల మేరకు

# ఘనంగా మహానాడు ఏర్పాట్లు

**సూచనలిచ్చిన జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి**

కడప, (చైతన్యరథం): ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడప జిల్లా పబ్బాపురం వద్ద జరగనున్న మహానాడు కోసం జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం పోలిట్‌బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కలిసి పరిశీలించారు. ప్రాంగణంలోని మైదాన అభివృద్ధి, వేదికలు, సాంకేతిక ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించగా, ఆయా ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, కార్యక్రమం గౌరవంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచనలు చేస్తారు. మహానాడును ప్రజల ఆకాంక్షలకు, పార్టీ కార్యకర్తల ఉత్సాహానికి తగిన విధంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఏర్పాటును సమగ్రంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు గౌరవం ఉంటుంది, ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇస్తామని రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# మినీ మహానాడుపై చర్చ

**పాల్గొన్న మంత్రి సవిత**

అనంతపురం, చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యసాయి జిల్లా లో ఈనెల 24వ తేదీన సత్యసాయి జిల్లా కేంద్రంలో పుట్టపర్తిలో జరగబోయే జిల్లా మినీ మహానాడు కార్యక్రమంపై జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజినప్ప ఆధ్వర్యంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పాల్గొని చర్చించారు. ఎంపీ పార్థసారథి కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, మాజీ మంత్రి వర్యులు పల్లె రఘునాథరెడ్డి, మడకసిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తదితరులు.



# కాపుల ద్రోహి జగన్

**ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్నాం.**

**రూ. కోటితో కాపు భవన నిర్మాణం మంత్రి సవిత వెల్లడి**

పెనుకొండ, (చైతన్యరథం): కాపుల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని గత ప్రభుత్వం కాపులను పూర్తిగా విస్మరించిందని మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో సోమందేపల్లి మండలానికి చెందిన బలిజ కులస్తులు మంత్రి సవితను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోమందేపల్లి మండలంలో కాపు భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం సోమందేపల్లి మండల కేంద్రంలో కాపు భవనం కోసం స్థలంతో పాటు ఒక కోటి రూపాయలివ్వాలని నిర్ణయించామన్నారు. త్వరలోనే నిధులు కేటాయించి భవనం పూర్తి చేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ సందర్భంగా బలిజ కులస్తులు మంత్రి సవితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురుకూటమి నాయకులు బలిజ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తుర్కియేకు దెబ్బ మీద దెబ్బ

## వాణిజ్య, వర్తక సంబంధాల నిలిపివేతకు సీఏఐటీ తీర్మానం - ఆ దేశ ఆభరణాల బహిష్కరణకు లక్నో వ్యాపారుల నిర్ణయం

న్యూఢిల్లీ: భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వేళ పాక్‌కు మద్దతిచ్చిన తుర్కియే, అజర్‌బైజాన్‌కు ఆల్ ఇండియా ట్రేడర్స్ కాన్ఫెడరేషన్ (సీఏఐటీ) షాక్ ఇచ్చింది. తుర్కియేతో అన్నిరకాల వాణిజ్య, వర్తక సంబంధాలను బహిష్కరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. ట్రావెల్, టూరిజం సహా ఆ దేశంతో అన్ని సంబంధాలను పూర్తిగా బాయ్‌కాట్ చేస్తున్నట్టు శుక్రవారం సీఏఐటీ నిర్వహించిన నేషనల్ ట్రేడ్ కాన్ఫరెన్స్‌లో125కు పైగా టాప్ ట్రేడ్ లీడర్లు నిర్ణయించారు. టర్కీ, అజర్‌బైజాన్‌లో సినిమాలు షూటింగ్ చేయవద్దని కూడా భారత చలనచిత్ర పరిశ్రమకు ట్రేడ్ కమ్యూనిటీ విజ్ఞప్తి చేసింది. అక్కడ సినిమాలు షూట్ చేస్తే ట్రేడ్ కమ్యూనిటీతోపాటు, ప్రజలంతా ఆ చిత్రాలను బాయ్‌కాట్ చేస్తారని హెచ్చరించింది. ఆ దేశాల్లో ఉత్పత్తి ప్రమోషన్‌లను ఏ కార్పొరేట్ సంస్థ షూట్ చేయరాదని సైతం సదస్సులో నిర్ణయించారు.

సీఏఐటీ ట్రేడ్ కాన్ఫరెన్స్‌లో 24 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంఘీభావం తెలిపారు. భారత్‌కు వ్యతిరేకంగా నిలిచే శక్తులను వ్యతిరేకించాలని ప్రతినబూనారు. భారతదేశం ఇటీవల తీవ్రమైన జాతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కొన్న సమయంలో పాక్‌కు తుర్కియే, అజర్‌బైజాన్ దేశాలు మద్దతు ప్రకటించాయి. ఈ దేశాలు సంక్షోభంలో పడినప్పుడు ముఖ్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం మానవతాసాయంతోపాటు దౌత్యపరంగా ఆదుకుందని, అయితే ఈ రెండు దేశాలు భారత్ పట్ల వంచనకు పాల్పడ్డాయని వాణిజ్య వర్గాలు విమర్శలు గుప్పించాయి.

అంతర్జాతీయ వేదికలపై తుర్కియే భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం, తుర్కియేతో అజర్‌బైజాన్ అంటకాగుతూ పాక్ ప్రజలకు మద్దతివ్వడం భారత మైత్రీసహకారాలను అగౌరవపరచడమేనని సదస్సులో ట్రేడ్ నేతలు అన్నారు.

ఈ చర్యలను భారత వ్యతిరేక చర్యలుగా భావిస్తున్నట్టు సీఏఐటీ జాతీయ అధ్యక్షుడు బీసీ భారితియా పేర్కొన్నారు. ఇలాంటి దేశాలకు భారత్ ఎలాంటి ఆర్థికసాయం కానీ, ట్రేడ్ ప్రయోజనాలు కానీ కల్పంచరాదని సదస్సు ఏకగ్రీవంగా నిర్ణయించినట్టు చెప్పారు. తుర్కియే కంపెనీ సెలెబి గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సెక్యూరిటీ క్లియరెన్స్‌ను రద్దు చేస్తూ భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ట్రేడర్లు స్వాగతించారు. తొమ్మిది ఇండియన్ ఎయిర్‌పోర్ట్‌లను ఈ సంస్థ ఆపరేట్ చేస్తోంది. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు భారత ప్రభుత్వం ప్రకటించింది.



అభరణాల బహిష్కరణ

తాజాగా లక్నోలోని ఆభరణాల వ్యాపారులు తుర్కియే డిజైన్ల జ్యువెలరీ దిగుమతి, అమ్మకం, ప్రదర్శనను బహిష్కరించాలని నిర్ణయించారు. దీంతో అక్షయ తృతీయ రోజున అమ్మకాల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న తుర్కియే ఆభరణాలు.. ఇప్పుడు ఏకంగా బహిష్కరణకు గురయ్యే పరిస్థితికి చేరుకున్నాయి. ఇక ఆ దేశ ఆభరణాలు కొనేవారే ఉండరని పలువురు జ్యువెలరీ వ్యాపారులు విశ్వసిస్తున్నారు. లక్నోలోని చౌక్ సరాఫా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆదిష్ జైన్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అక్షయ తృతీయ సందర్భంగా తుర్కియే డిజైన్ ఆభరణాలకు భారీ గిరాకీ ఏర్పడిందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే వ్యవహరించిన తీరుతో ఇకపై ఆ దేశ ఆభరణాలను దిగుమతి చేసుకోరాదని తాము నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. తుర్కియే నుంచి దిగుమతి చేసుకున్న వాటిలో ప్రధానంగా నెక్లెస్లు, ఉంగరాలు, ఇయరటాప్‌లు ఉంటాయని, తాము ప్రతిరోజూ విక్రయించే 20 నెక్లెస్‌ల్లో ఐదు నెక్లెస్లు తుర్కియే నుంచి దిగుమతి చేసుకున్నవేనన్నారు. రోజువారీ విక్రయాల్లో ఆ దేశ డిజైన్ల వాటా 25 శాతం ఉండేదని వివరించారు. లక్నో మహానగర్ సరాఫా అసోసియేషన్ అధ్యక్షుడు మనీశ్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. మేం అన్ని తుర్కియే ఆభరణాల విక్రయాలను నిలిపివేశాం. గతంలో తుర్కియే నుంచి ఆభరణాలు మేం దిగుమతి చేసుకొనేవాళ్లం. ఇప్పుడు పూర్తిగా నిలిపివేశాం. ఆర్డర్లను సైతం రద్దుచేసుకున్నామని తెలిపారు.

ఇలాఉంటే తుర్కియే, అజర్‌బైజాన్లతో అన్ని వ్యాపార లావాదేవీలను నిలిపివేయాలని భారత రత్నాభరణాల దేశీయ మండలి (జెమ్స్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్) పిలుపు ఇచ్చింది. భారతలోని జెమ్ అండ్ జ్యువెలరీ రంగం దేశానికి మద్దతుగా ఐక్యంగా నిలుస్తుంది. వాణిజ్యం కంటే దేశానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మన పరిశ్రమ బలమైన సందేశం ఇవ్వడం ద్వారా ఐక్యతను చాటడం అత్యవసరం. ఆ రెండు దేశాలతో లావాదేవీలను నిలిపివేయాలని మేం ప్రతి వ్యాపారి, తయారీదారు, హోల్సేల్ వ్యాపారులను కోరుతున్నామని సంస్థ చైర్మన్ రాజేశ్ రోకడే పిలుపునిచ్చారు.

### ఎంవోయూ రద్దు చేసుకున్న ఐఐటీ రూర్కీ

ఇంకోవైపు, ఢిల్లీలోని జేఎన్‌యూ, జామియా మిలియా ఇస్లామియా వర్సిటీతో పాటు హైదరాబాద్ లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం.. తుర్కియే వర్సిటీలతో చేసుకున్న పలు ఒప్పందాలను ఇప్పటికే రద్దు చేసుకోగా.. తాజాగా మరో రెండు ఐఐటీలు సైతం అదే బాటలో నిర్ణయం తీసుకున్నాయి. ఐఐటీ రూర్కీ, కాన్పూర్ విశ్వవిద్యాలయం తుర్కియేతో చేసుకున్న ఎంవోయూలను రద్దు చేసుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాయి.

### పర్యాటకం పైనా దెబ్బ

మరోవైపు, దుష్ట పాక్‌కు వత్తాసు పలికిన తుర్కియే, అజర్‌బైజాన్ దేశాల పర్యాటక రంగంపైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత్ నుంచి వెళ్లే పర్యాటకులు, డెస్టినేషన్ వెడ్డింగ్‌లు, భారతీయ సినిమా షూటింగ్‌లు తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు, తుర్కియే తీరుపట్ల యాపిల్ రైతులు సైతం భగ్గుమంటున్నారు. అక్కడి నుంచి యాపిల్స్ దిగుమతిని పూర్తిగా నిషేదించాలని కోరుతున్నారు. అక్కడి నుంచి దిగుమతి అయ్యే యాపిల్స్‌పై 100శాతం సుంకాలు విధించాలని మోదీ సర్కార్‌ను హిమాచల్ రైతులు కోరుతున్నారు. ఈ మేరకు హిమాలయ ప్రాంత యాపిల్ పెంపకం దారుల సొసైటీ, సంయుక్త కిసాన్ మంచ్, ఇతర రైతు సంఘాలు ప్రధాని మోదీకి లేఖ రాశాయి. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా తుర్కియే వస్తువులు, పర్యాటకాన్ని బహిష్కరించాలన్న డిమాండ్లు వస్తున్నాయి. ఈ క్రమంలో మన ట్రావెల్ ఏజెన్సీలు కూడా తుర్కియేకు ఆన్‌లైన్ బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# ప్రపంచం ముందు పాక్ కుట్రలు బట్టబయలు

## అంతర్జాతీయ సమాజం ముందుకు భారత్ వాణి - ఆయా దేశాలకు వెళ్లనున్న ప్రతినిధి బృందాలు

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ సహా ఇప్పటికే అనేక తక్షణ చర్యలు చేపట్టిన భారత్ ఇప్పుడు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచం ముందు బట్టబయలు చేయబోతోంది. సరిహద్దుల ఆవల నుంచి పుట్టుకొచ్చే ఉగ్రవాదంపై భారత్ తన వాణిని ప్రపంచ దేశాల ముందు బలంగా వినిపించబోతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాకిస్థాన్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాదిపై అంతర్జాతీయంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేకంగా వివరణ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదంపై పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రపై భారత వైఖరిని అంతర్జాతీయ సమాజానికి స్పష్టం చేయడానికి విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.



అందుకోసం వివిధ రాజకీయ పార్టీలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రతి ప్రతినిది బృందంలో 5-6 మంది ఎంపీలు, ఒక విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి, ప్రభుత్వ ప్రతినిధి ఉంటారు. ఈ బృందాల్లో అధికార బీజేపీ ఎంపీలతో పాటు, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఉండే అవకాశం ఉంది. దీనికి సంబంధించి కేంద్రం త్వరలోనే అధికారిక ప్రకటన వెలువరించే అవకాశం ఉంది. మొత్తం ఎనిమిది గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళతాయి. వీరు మే 22న భారతదేశం నుంచి వివిధ దేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని..ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వారు ముఖ్యంగా ఐదు అంశాలకు ప్రపంచ దేశాలకు వివరిస్తారు.

1. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు
2. పాక్ బెదిరింపులకు దీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత
4. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళు ్లగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం

ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరుపుతోందని.. త్వరలో ఈ బృందాలను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించడానికి చేసే ఒక సమష్టి ప్రయత్నంగా దీనిని అభివర్ణించాయి. ఈ బృందాలు విదేశీ ప్రభుత్వాలు, రక్షణ అధికారులు, మీడియా సంస్థలతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు.. అటల్ బిహారీ వాజ్‌పేయిని యూఎన్‌హెచ్‌ఆర్‌సీకి పంపడం వంటి విషయాలను ఆదర్శంగా తీసుకొని ఈ చర్యలకు సమాయత్తమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# రక్షణ రంగానికి మరో రూ.50 వేల కోట్లు

## - అదనపు కేటాయింపులకు కేంద్రం నిర్ణయం



న్యూఢిల్లీ: భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేయవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా మరింత పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణ రంగానికి కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. ఈ పద్దు కింద రూ.6,81,210 కోట్లను ప్రతిపాదించింది. 2024-25 బడ్జెట్ కేటాయింపుల (రూ.6.22 లక్షల కోట్లు)తో పోలిస్తే ఇది 9.53 శాతం అధికం. తాజా కేటాయింపుల్లో కొత్త ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు పెద్దపీట వేశారు. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో రక్షణ కేటాయింపులు 1.91 శాతంగా ఉన్నాయి. ఇలాఉంటే రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్ నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి.

# త్వరలోనే పుతిన్‌తో ముఖాముఖి భేటీ: ట్రంప్



రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు మొదలయ్యాయి. అయితే, వీటికి రష్యా అధ్యక్షుడు పుతిన్ గైర్హాజరయ్యారు. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తాను పుతిన్‌తో ముఖాముఖి భేటీ కానున్నట్లు తెలిపారు. పశ్చిమాసియా పర్యటన ముగించుకుని ట్రంప్ అమెరికా తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన.. రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చల అంశాన్ని ప్రస్తావించారు. ఈ చర్చలకు పుతిన్ హాజరుకాకపోవడం నన్నేమీ ఆశ్చర్యపర్చలేదు. ఎందుకంటే నేను లేకుండా ఆయన అక్కడకు వెళ్లరు. బహుశా మేమిద్దరం కలుసుకునే సమయం వచ్చినట్లు ఉంది. వీలైనంత త్వరలోనే పుతిన్‌తో నేను ముఖాముఖిగా సమావేశమవుతా అని ట్రంప్ వెల్లడించారు. తన కుమార్తె టిఫనీ బిడ్డకు జన్మనిచ్చిందని, అందుకే తాను వెంటనే అమెరికా వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

30 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించిన విషయం తెలిసిందే. అయితే రష్యా మాత్రం ఎలాంటి నిర్ణయమూ చెప్పలేదు. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాలు శాంతి చర్చలు ప్రారంభించాయి. మూడేళ్ల యుద్ధంలో ఇరు దేశాల మధ్య నేరుగా చర్చలు జరగడం ఇదే తొలిసారి. దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తన బృందంతో హాజరయ్యారు. కానీ, పుతిన్ మాత్రం తన స్థానంలో కేవలం ప్రతినిధుల బృందాన్ని పంపించారు. దీనిపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. యుద్ధాన్ని ముగించడం రష్యాకు ఇష్టం లేదని ఆరోపించారు.

# అమెరికా నుంచి ఇతర దేశాలకు డబ్బు పంపిస్తే బాదుడే!

టారిఫ్ నిబంధనలతో ప్రపంచ దేశాలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కొత్త చట్టాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ చట్టం అమలైతే భారతదేశానికి అక్కడున్న వారు డబ్బు పంపడం మరింత ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ అని అనధికారికంగా పిలిచే ఈ చట్టం, విదేశీ పౌరులు (నాన్-యూఎస్ సిటిజన్స్) చేసే అన్ని అంతర్జాతీయ నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ప్రతిపాదిస్తోంది.

ఈ చట్టం ఆమోదం పొందితే హెచ్-1బీ, ఎఫ్-1 వంటి నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు కలిగిన వ్యక్తులు, గ్రీన్ కార్డ్ హోల్డర్లు, డాక్యుమెంట్లు లేని వలసదారులు ఈ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వెస్టర్న్ యూనియన్, పేపాల్ లేదా సాధారణ బ్యాంకుల ద్వారా చేసే డబ్బు బదిలీలపై ఈ పన్ను వసూలు చేస్తారు. ఈ ప్రతిపాదన ఇంకా ఆమోదం పొందలేదు, కానీ ఆమోదం పొందితే, ఇది 2025 జూలై నుంచి అమలులోకి రానుంది. దీంతో ఈ కొత్త చట్టం గురించి అమెరికాలో భారతీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రిపబ్లికన్ పార్టీలోని కొందరు నాయకులు వలసలను అరికట్టడానికి, అమెరికా నుంచి బయటకు వెళ్లే డబ్బు ప్రవాహాన్ని నియంత్రించడానికి ఈ చట్టాన్ని ప్రతిపాదిస్తున్నారు. ఈ ఆలోచన మొదట 2016లో అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు అప్పట్లో ఈ పన్ను ద్వారా సేకరించిన డబ్బును మెక్సికో సరిహద్దు గోడ నిర్మాణానికి ఉపయోగించాలని ఉద్దేశించారు. ఇప్పుడు ఈ ఆలోచన మరింత విస్తృత రూపం దాల్చనుంది.

భారతదేశం ప్రపంచంలో అత్యధిక రెమిటెన్స్ (విదేశాల నుంచి వచ్చే డబ్బు) స్వీకరించే దేశంగా ఉంది. ఈ క్రమంలో 2023లో భారతదేశం 129 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది, ఇందులో 32 బిలియన్ డాలర్లు అమెరికా నుంచి వచ్చాయి. ఈ కొత్త 5 శాతం పన్ను అమలైతే, భారతీయులు సంవత్సరానికి సుమారు 1.7 బిలియన్ డాలర్లు అదనంగా పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. భారతదేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయ సంతతి వ్యక్తులు నివసిస్తున్నారు.

# యూఏఈలో ట్రంప్‌నకు అయ్యాలా స్వాగతం



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి సంప్రదాయ నృత్యం అల్ అయ్యాలాతో స్వాగతం లభించింది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారాయి. ట్రంప్‌నకు యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ స్వాగతం పలికారు. ఇరువురు నేతలూ కలిసి అధ్యక్ష భవనం బషర్ అల్-వాటన్‌కు చేరుకున్నారు. ఈక్రమంలోనే పలువురు బాలికలు జుట్టు విరబోసుకొని సంప్రదాయ సంగీతానికి అనుగుణంగా తలలు ఊపుతూ ట్రంప్ నకు స్వాగతం పలికారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అల్- అయ్యాలా అనేది యూఏఈ, ఒమన్‌ల్లో ప్రసిద్ధి చెందిన సంప్రదాయ నృత్యం. సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు వారి పొడవాటి జుట్టును విరబోసుకొని... సంగీతానికి అనుగుణంగా తలలను ఊపుతుంటారు. వేడుకలు, వివాహాల సమయాల్లో అల్- అయ్యాలాను ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. వయసు, లింగం, సామాజిక బేదం వంటి తేడాలు లేకుండా అందరినీ ఒకచోట చేర్చేదిగా దీన్ని భావిస్తారు.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు: 82 మంది మృతి



ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. గాజాపై వరుస దాడుల్లో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. తాజాగా దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్, దేర్ అల్-బలా నగర శివార్లపై వైమానిక దాడులు చేసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కొనసాగిన ఈ దాడుల్లో 82 మంది మృతి చెందినట్లు అక్కడి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతదేహాలను నాజర్ ఆస్పత్రికి తరలించారని ఆరోగ్య అధికారులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం. కాగా తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఎటువంటి ప్రకటనా చేయలేదు. బుధవారం గాజాపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లోనూ 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

ఇటీవల అగ్రరాజ్యం మధ్యవర్తిత్వంతో హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరువర్గాలు బందీలను విడుదల చేస్తున్నాయి. గాజాతో యుద్ధంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇటీవల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. హూతీలు తమపై దాడులు జరపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హూతీలను కచ్చితంగా ఎదురుదెబ్బ తీస్తామన్న ఆయన గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈసారి దాడులు మామూలుగా ఉండవని.. బాంబుల మోతలతో హోరెత్తుతాయని హెచ్చరించారు. దీంతో యుద్ధ విరమణ ఆశలు సన్నగిల్లాయి.

ఇలాఉంటే గాజాలోని పాలస్తీనియన్లు ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్ గురువారం పశ్చిమాసియాలో మాట్లాడుతూ.. గాజాను అమెరికా అధీనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గాజాలో కూలిన శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారని.. అది ఆమోదయోగ్యం కాదని. పేర్కొన్నారు. గాజాకు సంబంధించి తనకు మంచి ఆలోచనలు ఉన్నాయని.. ఆ ప్రాంతాన్ని స్వేచ్ఛా మండలంగా మలచడానికి కృషి చేస్తానని అన్నారు.

## పాక్‌కు నిధులు.. చైనాకు సాయం చేయటమే

***- ఐఎంఎఫ్ రుణంపై అమెరికా వ్యూహకర్త విమర్శ***




పాకిస్థాన్‌కు ఆర్థిక సాయం చేయడమంటే పరోక్షంగా చైనాకు సాయం చేయడమేనని అమెరికా సైనిక వ్యూహకర్త మిషెల్ రూబిన్ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని పోషిస్తూ.. చైనా కు అనుచర దేశంలా ఉన్న పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నిధులు మంజూరు చేయడంపై మిషెల్ రూబిన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ చర్య ఓ రకంగా చైనాకు ప్రయోజనం కల్పించిన ట్లేనని అభివర్ణించారు. అమెరికన్ ఎంటర్‌ప్రైజ్ ఇన్‌స్టిట్యూట్లో వ్యూహకర్తగా మిషెల్ విధులు నిర్వహిస్తున్నారు. 2021 వరకు నేవల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కూల్లో బోధన వృత్తిలో ఉన్నారు. పాక్‌పై నిధులు వెచ్చించడం అంటే అంతర్జాతీయ ద్రవ్యనిధితో చైనాను ప్రభావవంతంగా బెయిల్ ఔట్ చేయడమే. పాకిస్థాన్ ప్రస్తుతం చైనాలో ఓ ప్రావిన్స్ లాంటిది. పాకిస్థాన్‌లోని గ్వాదర్ పోర్టు చైనా ముత్యాల సరంలో ఒకటి. చైనా-పాక్ ఆర్థిక నడవా ఇస్లామాబాద్‌ను 40 బిలియన్ డాలర్ల అప్పుల్లో ముంచేసిందని మిషెల్ వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ బెయిల్ ఔట్ ప్యాకేజీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం అడ్డుకోకపోవడాన్ని తప్పుపట్టారు. ప్రపంచంలోనే అత్యంత అవినీతిమయ దేశాల్లో పాకిస్థాన్ కూడా ఒకటన్నారు. భారత్ నాలుగు రోజుల యుద్ధం తర్వాత పాక్ తోక ముడుచుకొన్న శునకంలా పారిపోయిందని ఆయన పేర్కొన్నారు. కీలక ఎయిర్ బేస్‌లు దెబ్బతిని, మిలిటరీ వసతులు కోల్పోయిన తర్వాత కూడా ఆ దేశం ఇంకా తెలివితేటలను ప్రదర్శిస్తోందని ఎద్దేవా చేశారు.

భారత్-పాక్ మధ్య తీవ్రస్థాయిలో సైనిక ఘర్షణ జరుగుతున్న వేళ.. అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి బిలియన్ డాలర్ల రుణం పాకిస్థాన్‌కు మంజూరైంది. దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించినా...అమెరికా, మరికొన్ని దేశాల మద్దతుతో పాకిస్థాన్ గట్టెక్కింది.

## పాక్ బిచ్చగాళ్లతో సౌదీ బెంబేలు



పాకిస్థాన్ మిత్ర దేశాలను ఆ దేశ బిచ్చగాళ్లు హడలెత్తిస్తున్నారు. యాచకులను ఎగుమతి చేసే దేశంగా పాకిస్థాన్ మారింది. ఇటీవలి కాలంటో సౌదీ అరేబియా నుండి పాకిస్థాన్‌కు చెందిన 5,033 మంది పాక్ బిచ్చగాళ్లను వారి స్వదేశానికి బలవంతంగా పంపించారు. మరో 369 మందిని ఇతర దేశాలకు అప్పగించింది. గత 16 నెలల్లో సౌదీ అరేబియా మొత్తం 5,033 మంది పాకిస్తానీ యాచకులను బహిష్కరించిందని పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఆ దేశ అసెంబ్లీలో తెలిపారు.

పాకిస్తాన్‌లో ఇతర ఏజెంట్లలానే కొందరు భిక్షాటన కోసం వ్యక్తులను ఇతర దేశాలకు పంపిస్తారు. నిజానికి కూలి పని కోసం వెతికే వారిని ఏజెంట్లు టార్గెట్ చేస్తారు. అయితే, ఏ పనీ దొరకనప్పుడు వీరిని భిక్షాటన వైపు మళ్లిస్తుంటారు. ఇలా వేల మందిని ఇతర దేశాలకు తరలిస్తుంటారు. అయితే, ఈ విషయంపై అలర్ట్ అయిన సౌదీ అరేబియా గత 16 నెలల్లో మొత్తం 5,033 మంది పాకిస్తానీ యాచకులను బహిష్కరించింది.

మంత్రి తెలిపిన వివరాల ప్రకారం జనవరి 2024 నుండి సౌదీ అరేబియా, ఇరాక్, మలేషియా, ఒమన్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) నుండి మొత్తం 5,402 మంది పాకిస్తానీయులను బహిష్కరించారు. వీరిలో సంపన్న సింద్ ప్రావిన్స్‌కు చెందినవారు 2,795 మంది, పంజాబ్ ప్రావిన్స్ నుంచి 1,437, కేపీ నుంచి 1,002, బలోచిస్థాన్ 125, పీవోకే 33, మరో 10 మంది ఇస్లామాబాద్ నుంచి ఉన్నారు.

కాగా పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసీఫ్ ఈ ఏడాది ఏప్రిల్ 19న సియాల్‌కోట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశంలో యాచన ఓ పెద్ద సమస్యగా మారిందన్నారు. దీనివల్ల ఇతర దేశాలు వీసాలు జారీ చేయడం లేదని చెప్పారు. దేశంలో దాదాపు 2 కోట్ల మంది యాచకులు ఉన్నట్లు చెప్పారు. 2023లో పాక్ సెనెట్ ప్యానెల్ ఎదుట నాటి విదేశాంగ మంత్రిత్వశాఖ సెక్రటరీ జుల్ఫికర్ హైదర్ మాట్లాడుతూ విదేశాల్లో అరెస్టు అవుతున్న 90 శాతం బిచ్చగాళ్లు పాక్‌కు చెందినవారేనని వెల్లడించారు. చాలామంది యాత్రికుల వీసాలను తీసుకొని సౌదీ, ఇరాన్, ఇరాక్ వంటి ప్రదేశాలకు వెళ్లి అడుక్కుంటున్నట్లు చెప్పారు. వీరికి జపాన్ కొత్త కేంద్రంగా మారుతోందని నాడు వెల్లడించారు.

# మరింత జోష్‌తో నేడు ఐపీఎల్ పునఃప్రారంభానికి సిద్ధం




ఐపీఎల్ 2025 సీజన్ మరింత జోష్‌తో పునఃప్రారంభానికి సిద్ధమైంది. నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతాల మధ్య పోరుతో తదుపరి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలతో మధ్యలోనే ఆగిపోయిన ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ ఎన్నో సంచలనాలు నమోదయ్యాయి. 14 ఏళ్ల కుర్రాడి రికార్డు సెంచరీ.. చాహల్ హ్యాట్రిక్.. ఇలా ఎన్నో అద్భుతాలు చోటుచేసుకున్నాయి. వాటిల్లో కొన్నింటిని గుర్తుచేసుకుంటే.

**అంచనాలు లేకుండా.. ఆశ్చర్యపరిచి..**

గత కొన్ని సీజన్లుగా ఎప్పుడూ ఎలాంటి అంచనాలు లేని జట్లు ఈ సారి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉత్తమ ప్రదర్శనతో టాప్‌లోకి దూసుకొచ్చాయి. అవే పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్. పంజాబ్ ఇప్పటి వరకూ 7 విజయాలతో ప్లేఆఫ్స్ నకు మరింత చేరువ కాగా.. ఢిల్లీ కూడా ఆరు విజయాలతో రేసులో ఉంది.

**కుర్రాడు కుమ్మేశాడు..**

14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ లో అరంగేట్రం చేసి సంచలనం సృష్టించిన టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ తొలి సీజన్‌లోనే రికార్డుల వరద పారించాడు. 2025 సీజన్ అంటేనే.. అతడి శతకమే అన్నట్లు తనదైన ముద్ర వేశాడు. గుజరాత్ టైటాన్స్ జరిగిన మ్యాచ్‌లు వైభవ్ (101: 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్స్ లు) వీర విహారం చేశాడు. 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న ఈ టీనేజర్.. 35 బంతుల్లోనే శతకం బాదేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన తొలి భారత క్రికెటర్గా.. ఓవరాల్గా గేల్ తర్వాత రెండో వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్గా ఎన్నో రికార్డులు నెలకొల్పాడు.

**హ్యాట్రిక్ వీరుడు చాహల్..**

ఈ సీజన్‌లో తొలి హ్యాట్రిక్ నమోదు చేసి.. క్లాస్ ఆటతీరే శాశ్వతమని నిరూపించాడు పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ చాహల్. చెన్నైపై ఈ ఘనత సాధించి.. ఐపీఎల్లో రెండుసార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన బౌలర్ల జాబితాలో చేరిపోయాడు.

**సూపర్ ఓవర్.. ఉత్కంఠ పోర్లు..**

ఈ సీజన్ లో ఇప్పటి వరకూ ఉత్కంఠ పోర్లకు కొదవేమీ లేదు. సన్ రైజర్స్ 245 పరుగులను కూడా ఛేదించి విజయం నమోదు చేయగా.. రాజస్థాన్, ఢిల్లీ మధ్య జరిగిన ఓ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. ఇందులో ఢిల్లీ విజయం నమోదు చేసి.. చివరి బంతి వరకూ పోరాడితే గెలుపు మనదే అంటూ నిరూపించింది.

**అద్భుతంగా తిరిగి పుంజుకుని..**

అప్పటి వరకూ ఆడిన తొలి ఐదు మ్యాచ్‌లో నాలుగు అపజయాలు నమోదు చేసిన జట్టు అది. మరోసారి పేలవ ప్రదర్శనతో నిరాశపరిచిన ఆ జట్టు.. ఆ తర్వాత వరుసగా ఆరు విజయాలు నమోదు చేసి అనూహ్యంగా ప్లేఆఫ్స్ రేసులోకి దూసుకొస్తుందని ఎవరైనా నమ్మగలరా..? ఆ జట్టే ముంబయి ఇండియన్స్. ఈ సీజన్లో అద్భుతంగా పుంజుకున్న ఆ జట్టు గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అద్భుత ప్రదర్శనతో మరోసారి టైటిల్ వేటలో ముందుకుసాగుతోంది హార్దిక్ సేన.

**సరిహద్దుల్లో ఉద్రిక్తతలు..**

భారత్–పాక్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఐపీఎల్‌పైనా ప్రభావం చూపించాయి. దీంతో ధర్మశాల వేదికగా ఈ నెల 8న జరిగిన మ్యాచ్ మధ్యలోనే ఆగిపోయింది. ఫ్లడ్‌లైట్లను ఆపేసి.. ప్రేక్షకులను, ఆటగాళ్లను అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. ఆ తర్వాత పరిస్థితుల కారణంగా ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసి తిరిగి నేటి నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో మరోసారి అభిమానులకు క్రికెట్ మజాను పంచేందుకు ఈ పొట్టి సమరం సిద్ధమైంది. మరి ఈ పోరులో ఏ జట్టు టైటిల్ విజేతగా నిలుస్తుందో చూడాలి మరి.

# ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరం!



ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా 5 టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపిక సెలెక్టర్లకు సవాల్‌గా మారింది.

కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరా? అనేది చర్చనీయాంశమైంది. అయితే కోహ్లీ స్థానాన్ని శ్రేయస్ అయ్యర్ మాత్రమే భర్తీ చేయగలడని మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసే జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కుతుందని భావిస్తున్నారు. అయితే గతేడాది సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ మధ్యలోనే శ్రేయస్ అయ్యర్‌పై వేటు పడింది. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు బ్యాటింగ్ టెక్నిక్‌లో లోపం ఉండటంతో సెలెక్టర్లు జట్టు నుంచి తప్పించారు.

మరోసారి ఆ బలహీనతల కారణంగానే ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా షార్ట్ బాల్స్ ఆడటంలో శ్రేయస్ అయ్యర్ తడబడ్డాడు. దాంతో ప్రతీ జట్టు శ్రేయస్ అయ్యర్ రాగానే షార్ట్ పిచ్ బాల్స్ వేస్తూ అందుకు అనుగుణంగా ఫీల్డ్ సెటప్ చేసి ఫలితం రాబట్టారు. ఈ బలహీనతపై వర్క్ చేసిన శ్రేయస్ అయ్యర్.. దాన్ని బలంగా మార్చుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీకి తరలించి పరుగులు రాబట్టాడు. ఐపీఎల్‌లోనూ చెలరేగుతున్నాడు.

షార్ట్ పిచ్ బాల్స్ వేసిన బౌలర్లను తనదైన శైలిలో శిక్షిస్తున్నాడు. అయితే వైట్ బాల్ క్రికెట్‌లో రాణించినట్లు.. టెస్ట్ ఫార్మాట్‌లో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించడం అంత సులువు కాదని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. విదేశీ పిచ్‌లు సహజంగానే బౌన్సీగా ఉంటాయి. ఈ క్రమంలోనే విదేశీ టెస్ట్ సిరీస్‌ల్లో శ్రేయస్ అయ్యర్‌ను ఆడించి రిస్క్ చేసే యోచనలో భారత సెలెక్టర్లు లేరు. సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్‌లు ఆడించిన తర్వాతే.. అతన్ని విదేశీ పర్యటలకు ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే గతేడాదిగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్.. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఆ ఫామ్ కొనసాగిస్తున్నాడు.



# వారి త్యాగాల వల్లే ఈ అరుదైన గౌరవం

**- రోహిత్ శర్మ**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) వాంఖడే క్రికెట్ స్టేడియంలోని ఓ స్టాండ్‌కు రోహిత్ శర్మ పేరు పెట్టింది. ఈ స్టాండ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి రోహిత్ శర్మ తల్లిదండ్రులు పూర్ణిమా–గురునాథ్ శర్మలు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నేత శరద్ పవార్, భారత మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్‌లతో పాటు హిట్ మ్యాన్ సతీమణి రితికా సజ్డే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రోహిత్ శర్మ భావోద్వేగానికి లోనయ్యాడు. 'ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ నా కృతజ్ఞతలు. వాంఖడే స్టేడియంలో ఇలా స్టాండ్‌కు నా పేరు పెడతారని నేను అస్సలు ఊహించలేదు. చిన్నప్పుడు ముంబై, టీమిండియా తరపున ఆడాలని కోరుకున్నప్పుడు.. వీటి గురించి అస్సలు ఆలోచించలేదు. ఏ ఆటగాడికైనా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని, జట్టుకు అద్భుత విజయాలు అందించాలని ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నో మైలురాళ్లు దక్కుతాయి. అయితే వాటన్నింటి కంటే ఇది ఎంతో ప్రత్యేకం. వాంఖడే స్టేడియంలో నాకు ఎన్నో గొప్ప జ్ఞాపకాలు ఉన్నాయి.

**మాటల్లో చెప్పలేని అనుభూతి..**

గొప్ప ఆటగాళ్లు, రాజకీయ నేతల స్టాండ్స్ మధ్య నా పేరు ఉండటం మాటల్లో చెప్పలేని అనుభూతి. నాకు ఈ గౌరవాన్ని అందించిన ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు. నేను రెండు ఫార్మాట్లకు వీడ్కోలు పలికాను. వన్డేల్లో ఆడుతున్నాను. ఐపీఎల్‌లో మే 21న ఢిల్లీతో జరిగే మ్యాచ్ కోసం ఇక్కడికి వస్తాను. అప్పుడు నాకు ప్రత్యేకమైన అనుభూతి దక్కుతుంది. ఈ మైదానంలో టీమిండియా తరపున ఆడటం నాకు ప్రత్యేకంగా నిలవనుంది. మా కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ గౌరవాన్ని అందుకోవడం గొప్పగా ఉంది.

**వారి త్యాగాల వల్లే..**

నా జీవితంలో ప్రతీ ఒక్కరికీ.. వారు చేసిన త్యాగాలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. మా అమ్మా నాన్న, నా సతీమణి, మా తమ్ముడు, మరదలు.. ఇలా కుటుంబమంతా నా కోసం ఎన్నో త్యాగాలు చేశారు. నా కోసం జీవితంలోని చాలా సంతోషాలను వారు దూరం చేసుకున్నారు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. వాంఖడే స్టేడియంలో సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, వినోద్ మన్కడ్, దిలీప్ వెంగ్‌సర్కార్ పేరిట స్టాండ్స్ ఉన్నాయి. తాజాగా రోహిత్ శర్మతో పాటు శరద్ పవార్, అజిత్ వాడేకర్ పేరిట స్టాండ్లను ఆవిష్కరించారు.

# స్టేడియంలో బట్టలిప్పి చిందులేసిన ఆర్‌సీబీ ప్లేయర్



2025 ఐపీఎల్ శనివారం రీస్టార్ట్ కానుంది. పునః ప్రారంభంలో చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు–కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఇరుజట్ల ఆటగాళ్లు మైదానంలో దిగి ప్రాక్టీస్ షురూ చేశారు. అయితే ప్రాక్టీస్ చేస్తుండగా భారీ వర్షం కురిసింది. దీంతో ఆటగాళ్లంతా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోగా, ఆర్సీబీ ప్లేయర్ టిమ్ డేవిడ్ మాత్రం వర్షంలో తడిసిపోతూ చేసిన పని సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

చిన్నస్వామిలో ప్రాక్టీస్ చేస్తుండగా భారీ వర్షం స్టేడియాన్ని ముంచెత్తింది. దీంతో ఆటగాళ్లంతా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయారు. కానీ టిమ్ డేవిడ్ మాత్రం మైదానంలో ఉంటూ వర్షంలో తడిసి ముద్దయ్యాడు. ఈ క్రమంలోనే టిమ్ చిన్నపిల్లాడిలా మారిపోయాడు. బట్టలిప్పేసి వర్షంలో ఫుల్ చిల్ అయ్యాడు. అటు ఇటూ దూకుతూ తెగ ఎంజాయ్ చేశాడు. దీన్ని డ్రెసింగ్ రూమ్ నుంచి చూస్తున్న ఆర్సీబీ ప్లేయర్లు వీడియో తీశారు. ఈ వీడియోను ఆర్సీబీ అఫీషియల్ అకౌంట్‌లో షేర్ చేసింది. 'టిమ్ డేవిడ్ కాదు, స్విమ్ డేవిడ్' అంటూ సరదాగా క్యాప్షన్ రాసుకొచ్చింది.

**వాళ్లు వచ్చేశారు**

కాగా, ఇటీవల తమతమ దేశాలకు వెళ్లిపోయిన ఫారిన్ ప్లేయర్లు ఒక్కొక్కరుగా భారత్‌కు వస్తున్నారు. ఇప్పటికే రొమారియో షెపర్డ్, లుంగి ఎంగ్డి రాగా, త్వరలోనే జోష్ హేజిల్‌వుడ్ కూడా మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులోకి రానున్నాడు. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. మిగత జట్లలో కూడా ఫారిన్ ప్లేయర్లు తిరిగి వచ్చేస్తున్నారు. పలు కారణాల వల్ల రాలేకపోతే వాళ్ల స్థానాన్ని అందుబాటులో ఉన్న ఇతర ప్లేయర్లతో తాత్కాలికంగా రిప్లేస్‌మెంట్ చేసుకునే ఛాన్స్ బీసీసీఐ ఇచ్చింది.



## ఇకనైనా.. దేశంకోసం

సామాజిక అంశాల గురించి మాట్లాడటంలో ఎప్పుడూ ముందుంటారు నటి రేణూ దేశాయ్. దేశం కోసం ఆలోచించండి అంటూ తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. చైనా ఉత్పత్తులను ఉపయోగించడం మానేయాలని సూచించారు. మన దేశం, మన కుటుంబ భద్రత గురించి మీరు నిజంగా శ్రద్ధ వహిస్తే.. చైనాలో తయారైన చిన్న వస్తువును కూడా కొనడం మానేయండి. ఏదైనా కొనే ముందు లేబుల్ చదవడం ఇప్పటినుంచైనా ప్రారంభించండి. చైనా ఉత్పత్తులను కొనడం మానేశామని అందరికీ తెలిసేలా చేయండి. నేను ఇప్పటివరకూ ఆ దేశంలో తయారైన వాటిని కొన్నాను. కానీ, ఈ మధ్య ప్రతి వస్తువుపై ఉండే లేబుల్‌ను చదువుతున్నాను. అది చైనాలో తయారైంది అయితే కొనడం మానేయడానికి ప్రయత్నిస్తున్నా. ఇది సుదీర్ఘమైన ప్రక్రియ. కనీసం ఇప్పటినుంచైనా ప్రారంభిద్దాం. మీరు కొనాలనుకునే వస్తువు ఎక్కడ తయారైందో తెలుసుకోండి. మన దేశాన్ని ఆదరిద్దాం" అని పోస్టులో రాసుకొచ్చారు. ఈ పోస్టును అందరూ షేర్ చేయాలని కోరారు. 'మనమందరం ఎక్కడో ఒకచోట దీన్ని ప్రారంభించాలి. మన దేశానికి, మన మాతృభూమికి మనం మద్దతు ఇవ్వకపోతే ఎవరు ఇస్తారు? ఈ విషయాన్ని మీ కుటుంబ సభ్యులకు షేర్ చేయండి. అర్థంలేని టీవీ రియాలిటీ షోల గురించి రూమర్స్ మాట్లాడుకోవడంకంటే, మన దేశ పరిస్థితి గురించి చర్చించుకోవడం మొదలు పెడదాం' అని తెలిపారు.

## బ్లో అప్




# ఛ.. అలాంటిదేం కాదు



తన నిర్మాణంలో వచ్చిన 'శుభం' సినిమా విజయాన్ని అందుకున్న సందర్భంగా నటి సమంత షేర్ చేసిన కొన్ని ఫొటోలు వైరలైన విషయం తెలిసిందే. వాటిలో దర్శకుడు రాజ్ నిడుమోరుతో కలిసి దిగిన పిక్ నెట్టింట తెగ షేర్ అయింది. దీంతో వీరిద్దరిపై రూమర్స్ మరోసారి జోరందుకున్నాయి. వీరిద్దరూ కలిసి భవిష్యత్తులో అడుగులు వేసేందుకు ప్లాన్ చేస్తున్నారంటూ కొన్ని ఆంగ్ల మీడియాల్లో కథనాలు వచ్చాయి. తాజాగా వీటిపై సమంత మేనేజర్ స్పందించారు. అవన్నీ రూమర్స్ మాత్రమేనని ఖండించారు. ఇక మరోవైపు రాజ్ తన భార్యకు ఇప్పటికే విడాకులు ఇచ్చినట్టు కూడా ఆంగ్ల మీడియా తమ కథనాల్లో పేర్కొంది.

సమంత ప్రస్తుతం నిర్మాతగా తన తొలి సినిమా 'శుభం' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ చిత్రానికి రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. దీంతో వీరిద్దరూ కలిసి సినిమా విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సామ్ కొన్ని ఫొటోలు షేర్ చేశారు. సినిమాను ఆదరించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 'మా మొదటి అడుగును ప్రేమతో స్వాగతించినందుకు ఎంతో ఆనందంగా ఉంది' అని క్యాప్షన్ పెట్టారు. ఇక రాజ్– డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించిన సంగతి తెలిసిందే.

## ఓటీటీకి.. సన్నాఫ్ వైజయంతి

నందమూరి హీరోస్‌లో ఒకరైన కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రమే "అర్జున్ సన్నాఫ్ వైజయంతి". సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్రలో నటించిన చిత్రాన్ని దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించారు. చిత్రం థియేటర్స్‌లో గత నెల మిడ్‌లో రిలీజ్‌కి రాగా.. ఇపుడు ఫైనల్‌గా ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఈ చిత్రం స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా నేటినుంచి అందులో సినిమా స్ట్రీమింగ్ కానుంది. అంటే, కళ్యాణ్ చిత్రాన్ని ప్రైమ్ వీడియోలో చూడొచ్చు. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాణం వహించారు.



## ఫాల్కేగా కనిపించేదెవరు?

భారతీయ సినీ పితామహుడు దాదా సాహెబ్ ఫాల్కే జీవిత కథలో నటించడంపై అగ్ర కథానాయకులు అమిర్ ఖాన్, ఎన్టీఆర్ ఆసక్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. ఫాల్కేగా ఎన్టీఆర్ నటిస్తున్నారని, అందుకు సంబంధించిన సన్నాహాలు కూడా మొదలైనట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వచ్చాయి. అగ్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి సమర్పణలో ఎస్.ఎస్. కార్తికేయ, వరుణ్‌గుప్తా నిర్మాతలుగా ఆ చిత్రం రూపొందుతోందని, నితిన్ కక్కర్ దర్శకత్వం వహిస్తారనేది ఆ కథనాల సారాంశం. 'మేడ్ ఇన్ ఇండియా' పేరుతో బహుభాషల్లో ఆ చిత్రాన్ని రూపొందించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్టు తెలిసింది. అయితే, ఈ ప్రాజెక్ట్ గురించి బాలీవుడ్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్న దశలోనే... అమిరాఖాన్, రాజ్‌కుమార్ హిరాణీ కలయికలో ఫాల్కే బయోపిక్ రూపొందుతున్నట్టుగా బాలీవుడ్ మీడియా వర్గాలకి సమాచారం అందింది. నాలుగేళ్లుగా ఈ స్క్రిప్ట్‌కి సంబంధించిన పనులు జరుగుతున్నాయని, 'సితారే జమీన్ పర్' విడుదలైన వెంటనే ఫాల్కే బయోపిక్ కోసం అమిర్ సిద్ధం కానున్నారని, అక్టోబరులో చిత్రీకరణ ప్రారంభమవుతుందని బాలీవుడ్ ప్రముఖులు సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాట నేపథ్యం, భారతీయ సినిమాకి పడిన పునాదుల మేళవింపుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలిసింది. ఇలా ఒకేసారి ఒకే వ్యక్తి జీవిత కథతో సినిమాల నిర్మాణం తెరపైకి రావడం పరిశ్రమ వర్గాల్లో చర్చని లేవనెత్తింది. మరి ఆమిర్, ఎన్టీఆర్‌లో ఫాల్కేగా నటించేదెవరు? ఎవరి ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందనే విషయాలకు కాలమే సమాధానం చెప్పాలి.



## జూన్ 12 ఖాయమేనట!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్‌గా దర్శకుడు క్రిష్, జ్యోతికృష్ణలు తెరకెక్కించిన భారీ చిత్రం "హరిహర వీరమల్లు". అయితే సినిమా రిలీజ్ డేట్‌పై క్లారిటీ కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఆ డేట్ జూన్12కి ఫిక్సైనట్టు సమాచారం. ఈ డేట్‌ని మేకర్స్ సోమవారం ప్రెస్‌మీట్ పెట్టి గ్రాండ్‌గా అనౌన్స్ చేయనున్నారట. మొత్తానికి హరిహర వీరమల్లు నుంచి వచ్చే నెల వరకు నాన్ స్టాప్ అప్డేట్స్ ఉంటాయని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్ తదితరులు నటిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే మెగా సూర్య ప్రొడక్షన్స్ నిర్మాణం వహిస్తోంది.

## వీడే.. ఆంధ్రాకింగ్ తాలూకా

రామ్ పోతినేని కథానాయకుడిగా మహేశ్ బాబు పి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రానికి 'ఆంధ్రా కింగ్ తాలూకా' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఒక అభిమాని జీవిత కథగా రూపొందుతున్న చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ముఖ్యపాత్రని పోషిస్తున్నారు. రామ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం సినిమా పేరుని ఖరారు చేస్తూ, ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. ఉపేంద్ర తన నిజ జీవితానికి తగ్గట్టే సూపర్‌స్టార్‌గా ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన అభిమానిగా రామ్ పోతినేని కనిపించనున్నారు. అభిమాన తార సినిమా విడుదల రోజున ఆయన అభిమానుల కోలాహలాన్ని, థియేటర్ దగ్గర కనిపించే సందడి వాతావరణాన్ని చూపిస్తూ సాగుతుందీ ప్రచార చిత్రం. రామ్ ప్రత్యేకమైన లుక్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. హృదయాన్ని హత్తుకునే కథ, అభిమానుల మనసుల్ని తాకే భావోద్వేగాలకు తన మార్క్ హాస్యం మేళవించి దర్శకుడు మహేశ్ బాబు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సినీ వర్గాలు తెలిపాయి. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ తదితరులు నటిస్తున్నారు.

